quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 225 | మంగళవారం, మే 07 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




**- లిక్కర్ కేసులో కవితకు దక్కని ఊరట**
**- బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ**
**- పలుమార్లు బెయిల్ దరఖాస్తుల తిరస్కరణ**

**న్యూఢిల్లీ,మే6(క్విక్ టుడే):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోమారు నిరాశే ఎదరుయ్యింది. బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది. ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశాలు అస్సలు కనిపించట్లేదు. తనకు బెయిల్ మంజూరు చేయాలని సీబీఐ ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు తిరస్కరించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ రెండింటినీ కోర్టు కొట్టేసింది. దీంతో కవితకు మరో బిగ్ షాక్ తగిలినట్లు అయ్యింది. కాగా.. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేయడానికి అధిష్ఠానం కవితను స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని కోర్టుకు తెలియజేస్తూ.. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని చెప్పినప్పటికీ రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. మరోవైపు.. మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ అర్హత ఉందన్న విషయాన్ని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ఇదివరకే న్యాయస్థానం విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇవాళ కవిత బెయిల్‌పై రౌస్ ఎవిన్యూ స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా.. తిరస్కరిస్తూ తీర్పును వెలువరించారు.కాగా.. లిక్కర్ కేసులో మార్చి 15న కవితను ఈడి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అలాగే తీహార్ జైల్లో ఉన్న ఆమెను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. గత నెల 22న రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు జరుగ్గా న్యాయమూర్తి కావేరీ బవేజా తొలుత మే-02కు తీర్పు రిజర్వు చేశారు.

మిగతా 4లో...

## ఆర్థిక నిర్వహణలో
# వైకాపా విఫలం

**- అవినీతి నిర్వహణలో మాత్రం సక్సెస్**
**- పూర్తి అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వం**
**- మూడు రాజధానుల పేరిట రాజధానికి ఎసరు**
**- మద్యనిషేధం పేరుతో సంత మద్యం వ్యాపారం**
**- పోలవరానికి డబ్బులు ఇచ్చిన పూర్తికాని వైనం**
**- డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ఎపిలో అభివృద్ధి సాధ్యం**
**- రాజమండ్రి సభతో ప్రధాని మోడీ పిలుపు**



**రాజమహేంద్రవరం,మే6(క్విక్ టుడే):** టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పాలనలో ఆంధప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని ప్రదాని పేర్కొన్నారు. అయితే అలాంటి ఆంధప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం అప్పుల ఊబిలో నెట్టిందని విమర్శించారు. సోమవారం రాజమండ్రిలో ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. నా ఆంధ్రా కుటుంబ సభ్యులకు నమస్కారాలంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ నేలపై నుంచే సరికొత్త చరిత్రను లిఖించబోతున్నామన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. మే 13వ తేదీన ఏపీలో కొత్త ఆధ్యాయం మొదలు కాబోతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో అధికార వైసీపీని ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని చెప్పారు. ఈ వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి గతి తప్పిందని.. ఇంకా చెప్పాలంటే ఈ వైసీపీ ప్రభుత్వం తిరోగమనం బాట పట్టించిందని ప్రధాని మోదీ విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నెట్టిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఏపీలో మద్యనిషేధమని చెప్పి ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. అలా అధికారంలోకి వచ్చి.. అనంతరం మద్యం సిండికెట్‌గా తయారయ్యారని విమర్శించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో అవినీతి జెట్ స్పీడ్‌లో పరిగెత్తిందన్నారు. మూడు రాజధానులు చేస్తామని.. ఒక్కటి కూడా నిర్మించలేదని తెలిపారు. అయితే మూడు రాజధానుల పేరుతో వైసీపీ లూటీ చేసిందని మోదీ ఆరోపించారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ తెలియదన్నారు. అయితే వైసీపీకి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ మాత్రం అంతగా తెలియదని వ్యంగ్యంగా అన్నారు. ఖజానాను ఈ వైసీపీ ప్రభుత్వం ఖాళీ చేసిందని మండిపడ్డారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రం భావించిందని.. కానీ కేంద్ర నిధులను ఈ వైసీపీ సర్కారు అందుకో లేకపోయిందన్నారు. పోలవరానికి కేంద్రం రూ.15 వేల కోట్లు ఇచ్చిందని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. అయితే ఈ వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిగా ఆపేసిందన్నారు. మోదీ గ్యారెంటీ.. బాబు నాయకత్వం, పవన్ విశ్వాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన

మిగతా 4లో...

## రిజర్వేషన్ల పరిమితిని 50%
# తొలగిస్తాం

**- దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం**
**- రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి**
**- మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ వెల్లడి**



**భోపాల్,మే6(క్విక్ టుడే):** కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు.రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. జల్(నీరు), జంగల్(అడవులు), జమీన్(భూమి)పై రాజ్యాంగం మీకు హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను తొలగించాలని, సంపూర్ణ అధికారం తన వద్దనే ఉంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారని చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని రాహుల్ ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఆయన అన్నారు.

మిగతా 4లో...




## రాష్ట్ర వ్యాప్తంగా హోమ్, పోస్టల్ బ్యాలెట్
# ఓటింగ్

**- ప్రశాంతంగా కొనసాగుతున్న హోం ఓటింగ్**
**- పరిశీలించిన సిఇవో వికాస్ రాజ్**

**హైదరాబాద్,మే6(క్విక్ టుడే):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హోమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా హోం ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నప్పటికీ.. పోస్టల్ బ్యాలెట్ మాత్రం కొంత మందకోడిగా సాగుతుంది. ఇక పోలింగ్ నిర్వహణ కోసం దాదాపు అన్ని

మిగతా 4లో...

# నేడు మూడోదశ పోలింగ్

**- అహ్మదాబాద్‌లో ఓటేయనున్న ప్రధాని మోడీ**



**అహ్మదాబాద్,మే 6(క్విక్ టుడే):** ప్రధాని నరేంద్ర మోదీ... తన ఓటు హక్కును మంగళవారం వినియోగించు కోనున్నారు. అహ్మదాబాద్‌లోని నిషాన్ ఉన్నత పాఠశాలలో ఆయన తన ఓటు వేయను న్నారు. దేశవ్యాప్తంగా మూడో దశ పోలింగ్ మంగలవారం జరగనుంది. అందులోభాగంగా గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. మరోవైపు అహ్మదాబాద్ నగరంలోని ఆరు పాఠశాలలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పాఠశాలలకు శెలవులు ప్రకటించి.. డాగ్ స్క్వాడ్‌తో అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు.

మిగతా 4లో...

## కెసిఆర్ భాష
# మార్చుకో...

**- ఇష్టం వచ్చినట్లు ప్రేలితే ఊరుకోం**
**- డిప్యూటి సిఎం భట్టి ఘాటు హెచ్చరిక**



**ఖమ్మం,మే6(క్విక్ టుడే):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన భాష మార్చుకోవాలని, ఇకపై సీఎంను, మంత్రులను సన్నాసులు, దద్దమ్మలంటే ఊరుకునేది లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. షెడ్డుకుపోయిన కారు ఇక బయటికి రాదని హెచ్చరించారు. బోనకల్ లో కాంగ్రె స్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి మద్దతుగా జరిగిన ప్రచారంలో మంత్రి

మిగతా 4లో...

## పంటనష్టపోయిన రైతులకు పరిహారం

**- ఖాతాల్లో నగదు జమ చేస్తూ ఉత్తర్వులు**

వివరాలు 4లో

## అభివృద్ధిలో భారత్
# ముందంజ

**- రిజర్వేషన్ల రద్దు ప్రచారం దుర్మార్గం**
**- మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తాం**
**- పెద్దపల్లి ప్రచార సభలో బిజెపి అధ్యక్షుడు నడ్డా**




**పెద్దపల్లి,మే6(క్విక్ టుడే):** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ నంబర్ వన్ అవుతుందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఫార్మా, పెట్రో కెమికల్స్ రంగాల్లో దేశం రెండో స్థానంలో ఉందని తెలిపారు. పెద్దపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. గతంలో మొబైళ్లు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వాళ్లమని గుర్తుచేశారు. ప్రస్తుతం మేడిన్ ఇండియా ఫోన్లు వాడుతున్నామన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో ఉందని చెప్పారు. దేశంలో 56 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించినట్లు నడ్డా వివరించారు. 52 వేల కిలోమీటర్ల మేర రైల్వే విద్యుదీకరణ చేసినట్లు తెలిపారు. 'దేశంలో విమానాశ్రయాల సంఖ్య 148కి పెంచాం. లక్షలాది గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాం. 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందిస్తున్నాం. పేదలకు 4 కోట్ల ఇళ్లు కట్టించాం. మోదీ హయాంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. రాష్ట్రానికి వందేభారత్ రైలు సేవలు అందించాం. రెండు పడక గదుల ఇళ్ల పేరుతో కేసీఆర్ మోసగించారు. కేసీఆర్ హామీ ఇచ్చిన 2 పడక గదుల ఇళ్లు మేం పూర్తి చేస్తాం.

మిగతా 4లో...

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిప్పులవాన

**- ప్రతాపం చూపిస్తున్న భానుడు**
**- అక్కడక్కడా వర్షాలతో కొంత చల్లని వాతావరణం**



వివరాలు 4లో

## బోడుప్పల్ 15వ డివిజన్ సిగురు.రేణుక-రవికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**బోడుప్పల్(క్విక్ టుడే) :** బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ బాలచిత్తారి నగర్, శ్రీ సాయి ఎస్.వై నగర్ మరియు మహాలక్ష్మి నగర్ లలో 15వ డివిజన్ బి.అర్.ఎస్.పార్టి ఇంచార్జ సిగురు.రేణుక-రవికుమార్ ఆద్వర్యములో మల్కాజగిరి బి.అర్.ఎస్ పార్టి ఎం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం కోసం గడప , గడపకు ప్రచారం చేస్తూ ప్రజలందరినీ కలిసి ఓటు వేయాలని మళ్లీ మన తెలంగాణ బంగారు తెలంగాణ కావాలి అంటే తప్పకుండా కారు గుర్తుకే ఓటు వేయాలి అని ప్రతి ఒక్క ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేయటం జరిగింది.ప్రతి ఒక్కరు ఈసారి కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపాలని, తెలంగాణ వానిని పార్లమెంటులో వినిపించేలా చేయాలని గడపగడపకు తిరుగుతూ ప్రజలను కోరడమైనది. బిఆర్ఎస్ పార్టీ గెలుపులో అందరూ భాగస్వాములు కావాలని కోరడమైనది.ఈ సందర్భంగా బోడుప్పల్ 15వ డివిజన్ ఇంచార్జ్ రేణుక-రవికుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ 6 గ్యారంటీల బూటకపు మాటలు నమ్మి కాంగ్రెస్ కి ఓటు వేసి మోసపోయామని, నల్లాల్లో నీళ్లు సరిపోయేంత రావట్లేదు అని ఇంతకుముందు రోజు విడిచి రోజు వొచ్చే నీళ్లు మూడు రోజులకు ఒకసారి ఇస్తున్నారు అని, అర్ధరాత్రుళ్లు కరెంటు కోతలు విధిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు అని తెలియజేసారు.అలాగే కొందరికి మొదటి నెల 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇచ్చి రెండో నెల రెండు నెలల కరెంటు బిల్ ఒకేసారి ఇచ్చారు అని ప్రజలు వాపోతున్నారు అని తెలియజేసారు.ఈ ప్రచార కార్యక్రమములో ఘట్కేసర్ మండల్ మాజీ జెడ్పిటిసి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, %దీ=వా% పార్టీ సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, సిగురు రవికుమార్, కందగట్ల మహేశ్ గారు, కాలూరి చందర్ , ఆనంద్ , మల్లేష్, దిలీప్, కళ్యాణ్, శ్వేతా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన నల్లగొండ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నరాజు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 6. (క్విక్ టుడే ) :**
నల్గొండ పి ఏ సి ఎస్ చైర్మన్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన ఆలకుంట్ల నాగరత్నం రాజుకు హస్తం కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రతా చర్యలు

### నల్లగొండ జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 6.(క్విక్ టుడే ) :** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏడు కంపెనీల కేంద్ర బలగాలు, 2600 మంది జిల్లా సిబ్బందితో ఎన్నికల నిర్వహణ పకడ్బందీ భద్రతా చర్యలు సుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతి యుతంగా,నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 1677 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో 313 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయని అన్నారు. సమస్యాత్మక గ్రామాలను సిబ్బంది విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టి సారిస్తు ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లా పోలీసు సిబ్బంది,కేంద్ర సాయుధ బలగాలు కలిసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజల్లో భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ చైతన్యం కల్పిస్తున్నామని అన్నారు.ఇప్పటి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద 7 కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

## పిన్నింటి అంజిరెడ్డి సంస్మరణ సభ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 6. (క్విక్ టుడే ) :** నల్లగొండ పట్టణం రవీంద్ర నగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణంలో కీ"శే" పిన్నింటి అంజిరెడ్డి రాములబండ. వారి యొక్క సంస్కరణ సభ శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించరు . అంజి రెడ్డి గొప్ప ఆదర్శాలు గల, వ్యక్తిత్వం గల మనిషి. వారు ఆచరించి ఆదరణతో చేసి చూపించే మనస్తత్వం కలవారు. వారు చిన్నతనం నుంచి సంస్కారంవంతమైన విద్య, విలువలతో కూడిన విద్య ,జాతీయత కలిగిన విద్య, సనాతనమైన ధార్మికమైన విద్యను, అభివృద్ధి చేయాలని తపన చెందే వారు. అదే ఆశయాలతో అంజిరెడ్డి గొప్ప సంకల్పంతో శ్రీ సరస్వతి విద్యాపీఠమునకు తన సొంత వ్యవసాయ ఆధారితమైన (ఐదు) ఎకరాల భూమిని దానం చేసినారు. పిల్లల భవిష్యత్తు కొరకు భావిభారత పౌరులను తీర్చిదిద్దాలని, శ్రీ సరస్వతీ శిశు మందిరాలు అభివృద్ధి చెందాలని ,మన సంస్కృతి సాంప్రదాయాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో భవ్యమైన శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయమును నిర్మించాలని వారి యొక్క సంకల్పం నిరంతరము తపన చెందినారు. ఇట్టి కార్యంలో భాగంగా నిర్మాణ కార్యక్రమం చేపట్టే సమయానికి దురదృష్టవశాత్తు వారి యొక్క అనారోగ్యం లంగ్స్ క్యాన్సర్ గా రూపాంతరం చెంది వారి యొక్క మరణానికి దారి తీసింది.వారు మరణించేంతవరకు కూడా వారు దానం చేసిన రాములబండ భూమిలో పాఠశాలను నిర్మించాలని తపించినారు. వారి యొక్క సంకల్ప కార్యమును మళ్లీ పునః ప్రారంభం చేయడం కొరకు ఈరోజు వారి యొక్క శ్రద్ధాంజలి సంతాప సభలో ప్రాంత విద్యాపీఠ సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్ .నలగొండ విభాగ్ సంఘచాలకు గార్లపాటి వెంకటయ్య . విభాగ్ సహసంగచాలకు ఇటికాల కృష్ణయ్య . సంఘ ప్రాంత పర్యావరణ ప్రముఖు శ నన్నూరి రామ్ రెడ్డి . విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ . విభాగ్ విద్యాపీఠ ప్రముఖు నరేంద్ర రావు . నిర్మాణ కమిటీ సభ్యులు అధ్యక్షులు శివం విజయమోహన్ . ఉపాధ్యక్షులు గోవింద్ సుధాకర్ . కార్యదర్శి మేడం ప్రభాకర్ . కోశాధికారి దోసపాటి శ్రీనివాస్ . సభ్యులు మిట్టపల్లి రాజేందర్ . విభాగ్ పర్యావరణ ప్రముఖు సురేష్ గుప్తా .పాఠశాల సమితీ కార్యదర్శులు చిలుకూరి పరమాత్మ . అకాడమిక్ కార్యదర్శి తిరందాసు లక్ష్మీనారాయణ. కోశాధికారి శ్రీ ఎడ్ల తిరుమలేష్ .మరియు ముఖ్యంగా అంజి రెడ్డి అక్కలు, చెల్లెళ్లు ,అన్నలు, తమ్ముళ్లు, మేనల్లులు, వారి యొక్క కుటుంబ ఆత్మీయులు, నల్గొండ నగర వివిధ క్షేత్ర కార్యకర్తలు అందరూ అంజి రెడ్డి శ్రద్ధాంజలి కార్యక్రమంలో పాలుపంచుకొని వారి యొక్క సంకల్పాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమం మధ్యాహ్న భోజన వితరణతో ముగిసింది. ఇట్టి కార్యక్రమం శ్రీ సరస్వతీ శిశు మందిర్ రవీంద్ర నగర్ నల్లగొండ పాఠశాల కమిటీ . శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం రాములబండ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## కంచర్ల పుష్ప మృత దేహానికి నివాళులర్పించిన పిల్లి రామరాజు యాదవ్




**నల్లగొండ.మే 5. (క్విక్ టుడే ) :** నల్లగొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంచర్ల శ్రావణ్ మాతృ మూర్తి కంచర్ల పుష్ప అనారోగ్యంతో మరణించా రు.. వారి మృత దేహానికి బిజెపి నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ పిల్లి రామరాజు యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.

## 40 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిక



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 6. (క్విక్ టుడే ) :**
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు.సోమవారం
నల్లగొండ పట్టణంలోని 1వ వార్డు పానగల్ కు చెందిన 40 మంది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక వార్డు కౌన్సిలర్ ఆలకుంట్ల మోహన్ బాబు ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి ఆహ్వానించారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# హ్యాట్రిక్ పీఎంగా ప్రధాని మోడీ కావడం ఖాయం

**- అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్**
**- కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించండి**
**- బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 6. (క్విక్ టుడే ) :** భారతదేశం లో హ్యాట్రిక్ పీఎం గా మూడోసారి ప్రధాని మోడీ కావడం ఖాయమని, నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల ందరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ



నడ్డా కోరారు. సోమవారం నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ లోని మేకల అభినవ్ స్టేడియంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షు లు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమలుకానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను ఓటు అడుగు హక్కు లేదని విమర్శించారు.కోడి గుడ్డుకు గాడిద గుడ్డుకు తేడా తెలియని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను రైతు రుణమాఫీ, రైతుబంధు, ఆసరా పింఛన్లు, మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయల తులం బంగారం, ఇందిరమ్మ ఇండ్లు,విద్యార్థులకు స్కూటీలు, ఇవ్వకుండా ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందాలంటే 3వ సారి మోడీ ని ప్రధాని చూడాలని అన్నారు. మోడీ గ నాయకత్వంలో మన నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ప్రజాసేవ చేయడం కోసమే ఎన్నారై గా ఉండి రాజకీయ రంగంలోకి వచ్చాడన్నారు. హుజూర్నగర్ ఎమ్మెల్యేగా ఆ ప్రాంత ప్రజలకు ఎంతో సేవ చేసి అభివృద్ధి పాటు పడ్డాడు అన్నారు. మంచి సౌమ్యుడు అన్నారు. మీ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అంటేనే కాంగ్రెస్లో కమ్యూనిస్టులు టిఆర్ఎస్ లో అడ్డా అని చెప్పుకుంటున్నారని రాబోయే కాలం బిజెపి అడ్డగా మారుతుందన్నారు. కాంగ్రెస్ప్రభుత్వం దాదాపు ఏడ దొరకు ఉండే అవకాశం ఉందని రాబోయేది బిజెపి ప్రభుత్వం ఏం అన్నారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులకు జిల్లా సమస్యలపై అవగాహన లేదన్నారు. ప్రతి ఓటరు ఒకసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పార్లమెంట్ పరిధిలో బిజెపిని గెలిపించుకునేందుకు పార్టీ కార్యకర్త ప్రతి ఓటరు కలిసి ఎందుకు వేయాలో స్పష్టంగా చెప్పాలని కోరారు. రాష్ట్రంలో ఎవరున్నారు కేంద్రంలో మాత్రం బిజెపికి ఓటు వేస్తామని ఓటర్ స్పష్టంగా చెబుతున్నారని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరబోతుందని రెండు లక్షల మెజార్టీతో నలగొండ పార్లమెంటులో గెలవబోతున్నానని వెల్లడించారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం హర్షిత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు,, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు,చాడ సురేష్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస గౌడ్, పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, పార్లమెంట్ కో- కన్వీనర్ పిల్లి రామరాజు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతపాక సాంబయ్య,నివేదిత రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతపాక లింగస్వామి అధికార ప్రతినిధి పేరికముని కుమార్, మండలం జిల్లా, మండల గ్రామ బూత్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో పాడి గేదెలు, మేక మృతి



**గుండాల, క్విక్ టుడే న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలో గ్రామ సమీపంలో ఎల్ టి లైన్ విద్యుత్ వైర్ గాలి దుమారానికి తెగి కిందపడి ఉండగా అటువైపు మేత కోసం వెళ్ళిన రెండు పాడి గేదెలు అదే గ్రామానికి చెందిన నత్తి కృష్ణ బర్రెలు దాదాపు రెండు లక్షల రూపాయలు విలువగలవి మృతి చెందినట్లు తెలిపారు. మండలంలోని పాచిల్ల గ్రామానికి చెందిన కంబాల కుమార్ ట్రాన్స్ఫర్ సమీపంలో పశువులు మేపుతుండగా విద్యుత్ షాకు గురై ఒక మేక మృతి చెందినట్లు రైతు తెలిపారు.

## రైతులు ఎవరు అధైర్య పడొద్దు

**సకాలంలో వడ్లు కొంటాం : అదనపు కలెక్టర్ మోతిలాల్**

**చెన్నూర్, మే 06. క్విక్ టుడే న్యూస్ :** పండించిన ప్రతీ రైతు వడ్లు ప్రభుత్వమే సకాలంలో కొనుగోలు చేస్తుందని, కావున ఏ ఒక్క రైతు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ చెన్నూరు మండలంలోని పలు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో అన్నారు. జిల్లాలోని 19మిల్లులు, పెద్దపల్లి జిల్లాలో 138మిల్లులు అందుబాటులో ఉండగా, ఇప్పటికే దాదాపు



7వేల మంది రైతుల వద్ద నుండి 50వేలకు పైగా మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి, 39కోట్ల రూపాయల వరకు రైతులకు చెల్లింపులు జరిపామని కావున ఏ రైతూ ఆందోళన చెందకుండా నాణ్యమైన వడ్లు సమీపంలోని వడ్ల కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి గిట్టుబడి ధర పొందాలని ఆయన సూచించారు. అనంతరం కిష్టంపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమావేశంలో పాల్గొని రైతు నుండి తూకం వేసిన వెంటనే వడ్లు మిల్లుకు పంపించాలని, ప్రతీ రోజూ క్రమం తప్పకుండా వడ్లు కొనుగోలు చేయాలని, సెంటర్ నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే జిల్లా అధికారుల సమాచారం అందించి, వారి సలహాలు పాటించాలని, రైతు వద్ద నుండి వడ్లు కొనుగోలు చేసే క్రమంలో పరిమితికి మించి తూకం వేస్తే ఉపేక్షించేది లేదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన సెంటర్ నిర్వాహకులను హెచ్చరించారు.

## పిడుగు పడి మృతిచెందిన గీతా కార్మికుడు తలారి ఊషయ్య గౌడ్

**మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని డిమాండ్**



**నల్గొండ జిల్లా ప్రతినిధి.మే 6. (క్విక్ టుడే ) :**
నల్గొండ జిల్లా కనగల్లు మండలం జి ఎడవెల్లి గ్రామానికి తలారి ఊశయ్య తండ్రి బుచ్చయ్య వయసు 60సంవత్సరాలు.రోజువారి వృత్తిలో భాగంగా ఆదివారం రోజున సాయంత్రం 5.గంటల కు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా అకాల గాలి వర్షం వలన పిడుగు పడి కాలుజారి క్రింద పడి చనిపోయారు . సోమవారం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం జరిపినారు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగల్లా అచ్చాలు, మాట్లాడుతూ తలారి భూషయ్య చనిపోవడం చాలా బాధాకరం అని,వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు.వారి కుటుంబానికి. పగడ సానుభూతి తెలియజేస్తున్నాము అన్నారు. మృతుడికి భార్య గౌరమ్మ ఇద్దరు కొడుకులు ఉన్నారు. ప్రభుత్వం వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్సగ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ గీత కార్మికుల రాతలు మాత్రం మారడం లేదు రోజుకు ఎక్కడో ఒకచోట తాటి చెట్టు నుండి పడి మరణించడం, అంగవైకల్యంగా అవడం కాళ్లు చేతులు నడుము విరగడం జరుగుతుంది అన్నారు.కల్లుగీత వృత్తి చాలా ప్రమాదకరమైంది వృత్తి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం సేఫ్టీ మోకులను అందించి గీత కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఆప్కారి సీఐ బూర ప్రసాద్, ఆ గ్రామ ఉపసర్పంచ్ పర్సనబోయిన రామకృష్ణ, కానుగు లింగస్వామి బొల్లు రవీందర్ కుమార్ రాంపండు వెంకన్న సైదులు బిక్షం వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మతతత్వ బిజెపిని ఓడించండి

**- ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించండి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి మే 6 (క్విక్ టుడే ) :**
కార్మిక, రైతు ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల మధ్య చీలికలు చేస్తున్న మతతత్వ బిజెపిని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పట్టణ విస్తృతస్థాయి సమావేశం పట్టణ కార్యదర్శి ఎండి సలీం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని తీసుకురావాలని చేస్తున్న కుట్రలను చేదిస్తూ ఢిల్లీలో రైతాంగ ఉద్యమం జరుగుతున్న కాలంలో కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. వామపక్ష పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం లో మహిళలకు, మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని ఉద్యోగ అవకాశాలు లేక ఉన్న ఉద్యోగాలను పోవడానికి కారణమైందని అన్నారు. విద్యా వైద్యంలో కార్పొరేట్ విధానాన్ని అవలంబిస్తూ బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి సిపిఎం మిగతా 16 చోట్ల ఇండియా కూటమి అభ్యర్థులు గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పార్లమెంట్







నియోజకవర్గం లో రఘువీర్ రెడ్డి గెలుపు కోసం సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్లి మాట్లాడుతూ బిజెపి ఓడించి ఇండియా కూటమిని కేంద్రంలో అధికారంలోకి రావడానికి వామపక్షాల సహకారం ఎంతో అవసరమని అన్నారు. గతంలో యూపీఏ -1 వామపక్షాల సహకారంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, గిరిజన హక్కుల చట్టం ప్రజలకు ఉపయోగపడే ఎన్నో చట్టాలను తీసుకొచ్చిందని అదేవిధంగా మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వామపక్షాల ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య , పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, మైల యాదయ్య, దండెంపల్లి సరోజ, మధు సూ దన్ రెడ్డి ,ఎస్కే మహబూబ్ అలీ, గాదె నరసింహ భూతం అరుణ పాక లింగయ్య సలివొజు సైదాచారి, ఆకిటి లింగమ్మ మారగోని నగేష్ గుండాల నరేష్ మారయ్య యాదయ్య,గౌతమ్ రెడ్డి, దండెంపల్లి దశరథ, రుద్రాక్ష యాదయ్య, అన్నబిమోజీ పద్మ, తెలకలపల్లి శ్రీను,బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### టెట్ పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన

# విద్యాశాఖ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

**టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 6. (క్విక్ టుడే ) :** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్ ను ఆ బాధ్యతలనుండి తొలగించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గత సెప్టెంబర్లో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపుకు ఆటంకంగా ఉన్న టెట్ పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని పదేపదే ప్రాతినిధ్యాలు చేసిన దరిమిలా ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ వ్రాసి రహస్యంగా ఉంచారని, ప్రధానోపాధ్యాయులకు, పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8 న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్ కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయులు వృథా చేయించారని పాఠశాల విద్యా కమీషనర్ వైఖరి పై చావ రవి మండిపడ్డారు. గత మూడు సంవత్సరాలుగా కమీషనర్ పనితీరు బాగా లేదని, ఉపాధ్యాయులు, సంఘాలు చివరికి ప్రజా ప్రతినిధులతో సైతం సరిగా వ్యవహరించటం లేదని, ఉపాధ్యాయులపై కక్ష సాధింపు ధోరణితో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారని, విద్యాశాఖలో వేలాది కోర్టు కేసులు పడటానికి కమీషనర్ అసమర్థ వ్యవహార సరళే కారణమని ఆరోపించారు. కమీషనర్ ను తక్షణమే ఆ బాధ్యతలనుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని చావ రవి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని,




విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, సర్వీసు పర్సన్స్ ను నియమించాలని మోడల్ స్కూల్స్, గురుకులాల్లో వేసవి సెలవులు ముగిసేలోగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు వాయిదాల డిఎ ను విడుదల చేయాలని, గత పిఆర్సీ బకాయిలతో సహా ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న, మురళయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఎరనాగుల సైదులు, జిల్లా నాయకులు రాజశేఖర్ మండల బాధ్యులు రమణ, ప్రభాకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ చిత్రపటాలకు పాలాభిషేకం



**చెన్నూర్, మే 06, క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నేతకాని కుల రాష్ట నాయకులు దుర్గం నరేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ గారి చిత్రపటాలకు నేతకాని కులస్తులు పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ధర్మపురి జనజాతర సభలో నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించడం. హర్షించదగిన విషయమని తెలంగాణ రాష్ట నేతకాని సామజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలో ఓటు వేసి భారీ మెజార్టీతో గెల్పిస్తామని తెలిపారు. నేతకాని సమాజానికి హైదరాబాద్ లో నేతకాని భవనం ఏర్పాటు చేసి నేతకాని సమాజానికి ఆత్మ గౌరవం దక్కేలా చూడాలని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు కు ఎమ్మెల్యే వివేక్ గారికి ప్రతేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతకాని జిల్లా నాయకులు రామటెంకి పోచం, రావుల తిరుపతి, మండల ప్రసిడెంట్ శ్రవణ్, సంపత్, నగేష్, రవిచందర్, రాంబాబు, శ్రీశైలం, మహిళా నాయకురాలు నీలా, మరియు తదితరులు పాలుగోన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కి నేతకాని కులస్తుల మద్దతు



**చెన్నూర్, మే 06. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నేతకాని కులస్తుల పూర్తి మద్దతు గోమాస శ్రీనివాస్ కె అని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ పెద్ధపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయలని అన్నారు. అంతేకాకుండా పెద్ధపులి పార్లమెంట్ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా కాకా కుటుంబం రాజకీయాలు చేస్తున్నప్పటికీ వారు నేతకాని సమాజానికి చేసింది ఎంలేదన్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో నేతకాని జనాభా అధికంగా ఉన్నపటికీ మా కులానికి ఏనాడు ఒక నామినేటెడ్ పదవి ఇచ్చింది లేదు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికలలో నేతకానిలు వివేక్ మాయమాటలు నమ్మి మోసపోబడనికి సిద్దంగా లేరన్నారు. కొన్ని వేల కోట్ల రూపాయలు ఉన్న వీరు జనరల్ స్థానంలో పోటీచేయాలి. కానీ గెలవం అనే భయంతో రెజర్వేషన్ స్థానంలో పోటీచేసి గెలిచి ఇక్కడ దోచుకొని, విదేశాల్లో పెట్టుబడులు పెట్టి వేలకోట్ల రూపాయలు సంపాదించుకుంటారు. ఇలాంటి వారిని పార్లమెంట్ నుండి తరిమి కొట్టాలని నేతకాని సమాజాన్ని కోరుతున్నాము. అదేవిందంగా వివేక్ నేతకాని కులస్తులని ఎంతమందిని నీవెంట తిప్పుకున్న వారు తమ సమజనికీ చెందిన గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, శ్రావణ్, ప్రేమ్ కుమార్, సందీప్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బీజేపీని, మిత్రపక్షాలను ఓడించండి

**ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి**

**ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి**

**పినపాక, మే 6, క్విక్ టు డే న్యూస్ :** ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక హక్కులను కాలరాస్తున్న మతోన్మాద, ఫాసిస్ట్ బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని, ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. సోమవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ బిజెపి ప్రభుత్వం, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి మందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రభుత్వ



రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, ఈ దేశ సంపదను మొత్తం అంబానీ. ఆదాని లాంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశంలో మత అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేసి, అక్రమ కేసులు బనాయించి, జైల్లో నిర్బంధిస్తూ, ప్రజాస్వామిక హక్కులను కాలరాసి నియంతృత్వంగా వ్యవహరిస్తుందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఈ రాజ్యాంగాన్నే మారుస్తామని బహటంగానే ప్రకటిస్తున్నారు అని అన్నారు. ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం మతోన్మాద, ఫాసిస్టు, బిజెపిని దాని మిత్రపక్షాలను ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఐకమత్యంతో మహిళలు ఏదైనా సాధించవచ్చు

**కాంగ్రెస్ మణుగూరు మండల మాజీ అధ్యక్షులు గురజాల గోపి**



**పినపాక మే 6. క్విక్ టుడే న్యూస్ :** దేశంలో మహిళల పట్ల కొంతమేరకు ఇంకా చిన్న చూపే చూ స్తున్నారని ఇక్కడ చూసిన, ప్రతిరోజు ఇక్కడో ఓచోట మహిళలు, యువతుల పట్ల గృహహింసలు, అత్యాచారాలు మానభంగాలు వయస్సు పరిమితి లేకుండా జరుగుతూనే ఉన్నాయని, వాటి నుండి విముక్తి పొందాలంటే మహిళలందరూ ఏకమై సంఘాలు ఏర్పరచుకొని మదమెక్కిన మానవ మృగాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మణుగూరు మండల మాజీ అధ్యక్షులు గురజాల గోపి సోమవారం మహిళలకు పిలుపునిచ్చారు. మణుగూరు పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో సోమవారం అక్షర మహిళా మండలి నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతిరోజు ఏదో ఒకచోట మహిళలపై అనుచిత వ్యాఖ్యలు మానభంగాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పోరాటాల ద్వారానే సమస్యలను ఎదుర్కోవచ్చని అన్నారు. స్త్రీ అబల కాదు సబల అని స్త్రీలను గౌరవించండి అనే నినాదాలు ఎప్పుడూ వింటూనే ఉంటాం, అయినా దేశంలో స్త్రీల పట్ల పాలకులు ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. ఈ క్రమంలోమహిళా మండలి సంఘాలు మహిళల సమస్యల మీద పోరాటం చేస్తూ స్త్రీలను చైతన్యపరిచి, మేమున్నాం అనే భరోసా ప్రతి స్త్రీకి కలిగే విధంగా మనోధైర్యాన్ని కొండంత అందించాలని కోరారు. అక్షర మహిళా మండలి సంఘ సభ్యులు మహిళల కోసం చేస్తున్న కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తా నని గురజాల గోపి మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ పూణెం సరోజ, కార్యదర్శి షబానా, దేరంగుల సుజాత, కోరి శ్యామల, ఏప రేణుక, జమ్ముల రేణుక, వాసాల శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర సోమేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

# వరకట్న వేధింపు కేసులో ఆరు నెలల జైలు శిక్ష

**కొత్తగూడెం, మే 6, క్విక్ టుడే న్యూస్ :** వరకట్న వేధింపు కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వాంకుడోత్ శివ నాయక్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. పాల్వంచ బాంబే కాలనీకి చెందిన మైసారపు జ్యోతి 2010 సంవత్సరం సెప్టెంబర్ 13న డోర్నకల్ కు చెందిన మైసారపు వినయ్ కుమార్ ( ఆర్మీ ఉద్యోగి) తో వివాహం జరిగిందని మై సారపు జ్యోతి తెలిపింది. వివాహం సందర్భంగా మైసారపు వినయ్ కుమార్ కు మూడున్నర లక్షల రూపాయల కట్నం, 50 వేల రూపాయల ఇంటి సామాన్లు, మూడు తులాల బంగారం, వాచ్ పెట్టామని తెలిపింది. అయితే వివాహము అయినప్పుడు విజయవాడలోని కానూరులో రెండు నెలలు బాగానే ఉన్నామని. ఆ తర్వాత ప్రెగ్నెంట్ అయిన రెండు నెలల నుండి ప్రతిరోజు అదనపు కట్నం కొరకు కొట్టడం తిట్టడం మానసికంగా శారీరకంగా వేధించడం తో పాటు కత్తులతో కాళ్లు పెడుతూ చిత్ర హింసలకు గురి చేసేవాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇన్ని జరుగుతున్న ఎవరు చెప్పకుండా ఏడో నెలలో పుట్టింటికి రావడం జరిగిందని తెలిపారు. అప్పటినుండి ఏడు నెలలు గర్భవతిగా ఉన్న సమయంలో భర్త గాని అత్తమామలు గాని నా కుమారుడిని గాని చూడ్డానికి రాలేదని తెలిపింది. ఎన్నిసార్లు అత్త మామలకు కబురు పెట్టిన చూడ్డానికి రాకపోగా అదే సమయంలో విడాకుల నోటీసులు పంపిస్తానని ఫోన్ చేసి బెదిరించేవాడని తెలిపింది. మైసారపు వినయ్ కుమార్ అదనపు కట్నం కోసం విషయమును పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి ఇరువురిని సముదాయించారని, అయినా వినోద్ కుమార్ లో యేటువంటి మార్పు రాకపోవడంతో పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అప్పుడు పోలీసులకు భయపడి స్టేషన్ ఆవరణలో హామీ పత్రం వ్రాయించి ఇచ్చి జమ్మూ తీసుకొని వెళ్ళాడని తెలిపింది. అక్కడికి వెళ్లిన, వినయ్ కుమార్ లో మార్పు రాలేదు, చీటికిమాటికి గొడవలు సృష్టించి బాగా కొట్టేవాడని, తోడుగా మా అమ్మ ఉండడంతో బ్రతికిపోయానని లేకపోతే చంపేసేవాడని తెలిపింది. జమ్ములోని ఆర్మీ ఆఫీసర్లు వినయ్ కుమార్ కు సర్ది చెప్పడంతో తిరిగి అక్కడి నుండి వరంగల్ డోర్నకల్ అత్తగారింట్లో వదిలిపెట్టి వెళ్ళాడని తెలిపింది అప్పటి పాల్వంచ టౌన్ ఏ. ఎస్. ఐ. మమ్మద్ ఇస్మాయిల్ కేసు నమోదు చేసుకోగా, అప్పటి ప్రొబేషనల్ డిఎస్పి కే. నరసింహారావు కేసు దర్యాప్తు చేశారని అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. ఈ నేపథ్యంలో కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. మైసారపు వినయ్ కుమార్ పై నేరము రుజువైనదిగా కోర్టు భావించి ఆరు నెలల జైలు శిక్ష ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని తెలిపింది. కోర్టులో కేసు ప్రాసెక్యూషన్ ను ఏపీపీ ఎన్. లావణ్య నిర్వహించగా, లైజాన్ ఆఫీసర్ హరి గోపాల్ (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి. సి. పూనెం బాబు లు సహకరించారు.

(మొదటి పేజీ తరువాయి)

## లిక్కర్ కేసులో కవితకు దక్కని ఊరట

అయితే మే2న తీర్పు వస్తుందని అంతా భావించగా.. ఈడీ కేసులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే6కు రిజర్వ్ అయ్యింది. ఈ నేపథ్యంలో రెండు కేసుల్లో బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒకవేళ కవితకు బెయిల్ లభిస్తే జ్యుడీషియల్ రిమాండ్ నుంచి మినహాయింపు లభిస్తుందని అందరూ భావించారు కానీ.. అదేమీ జరగలేదు. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా కోర్టు తిరస్కరిస్తూనే ఉన్నది. ఆ మధ్య తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని బెయిల్ మంజూరు చేయాలని కోరినప్పటికీ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కోరగా కోర్టు తిరస్కరించింది.

## ఆర్థిక నిర్వహణలో వైకాపా విఫలం

యువతకు నెలవని మోదీ అభివర్ణించారు. అలాంటి రాష్ట్రంలో వైసీపీ పాలనలో అభివృద్ధి సున్నా.. అవినీతి మాత్రం వంద శాతమని మోదీ చమత్కరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే.. డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమన్నారు. కేంద్ర ప్రాజెక్టులను సైతం ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇక కాంగ్రెస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ పార్టీ తన 10 ఏళ్ల పాలనలో దేశాన్ని అథోగతి పాలు చేసిందని మోదీ గుర్తు చేశారు. అయితే ఈడీ ఈడీ అంటూ ఇండియా కూటమి ఒకటే గగ్గోలు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద గుట్టల కొద్దీ నగదు బయట పడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద దొరికిన నగదును మిషన్లు సైతం లెక్క పెట్ట లేకపోతున్నా యన్నారు. ఇక జార్ఖండ్‌లోని కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద కట్టలకొద్దీ నగదు దొరికిందని మోదీ తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లలోనే ఎందుకు గుట్టలుగా నగదు దొరుకుతోందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశ్నించారు. అయితే ఈ గుట్టల కొద్దీ దొరుకుతున్న నగదుపై ఆ పార్టీ రాకుమారుడు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు దోచుకున్న నగదును పేదలకు ఎలా పంచాలో ఆలోచిస్తున్నామన్నారు. అయోధ్య రాముడి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిందని మోదీ గుర్తు చేశారు. అయితే సమస్యలను అవకాశాలుగా మార్చుకోవచ్చు.. అదీ ఓటు ద్వారా మాత్రమే సాధ్యమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం వేమగిరిలో జరిగిన కూటమి బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీని శాలువా కప్పి సన్మానించిన పవన్ కళ్యాణ్.. ప్రధానికి పాదాభివందనం చేశారు. అలా చేయవద్దని పవన్ కు మోదీ సూచించారు. అంతకుముందు మోదీని సన్మానించిన టీడీపీ నేత లోకేశ్.. ఆయనకు వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టింది.

## నేడు మూడోదశ పోలింగ్

ఆ క్రమంలో ఇవి నకిలీవని తెలిసింది. అయినా రేపు ప్రధాని నరేంద్ర మోదీ అహ్మదాబాద్ నగరానికి వస్తుండడంతో.. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇంకోవైపు గాంధీనగర్ నుంచి కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా బరిలో దిగారు. ఆయన సైతం రేపు.. తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మూడో దశలో మొత్తం 12 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని మొత్తం 95 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,351 మంది అభ్యర్థులు బరిలో దిగారు. నరేంద్ర మోదీ.. వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఆ క్రమంలో మే 13న వారణాసిలో ప్రధాని.. తన నామినేషన్ వేయనున్నారు. అనంతరం వారణాసిలోని కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత వారణాసిలో రోడ్ షోలో ప్రధాని పాల్గొనున్నారు.

## రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి తొలగిస్తాం

ఈ కారణంగానే 400కి మించి సీట్లు కావాలంటూ బిజెపి నాయకులు నినాదాలు ఇస్తున్నారని, అయితే 400 మాట అటుంచి కనీసం 150 సీట్లు కూడా ఆ పార్టీకి రావని ఆయన జోస్యం చెప్పారు. రిజర్వేషన్లు తొలగిస్తామని వారు అంటున్నారని, కాని 50 శాతానికి మించి మీకు రిజర్వేషన్లు పెంచుతామని తాను ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నానని రాహుల్ తెలిపారు. పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలకు అవసరమైన మేరకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన వార్తలను మీడియా చూపించదని ఆయన ఆరోపించారు. మీ పిల్లలను అత్యాచారం చేస్తారు..మీ భూమిని లాక్కుంటారు..కాని మీడియా ఈ వార్తలను రాయదు. ఇందుకు కారణం ఉంది. ఈ మీడియా కంపెనీలలో ఆదివాసీలు లేరు అని రాహుల్ ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారని ఆయన చెప్పారు. బ్జడెట్‌లను వారే పంపిణీ చేస్తారు. 90 మందిలో ఒకరే ఆదివాసీ. ముగ్గురు వెనుకబడిన తరగతులకు చెందిన వారు. దళిత వర్గాలకు చెందిన వారు ముగ్గురు. మీకు చెందిన వారు మీడియాలో కాని కార్పొరేట్ ప్రపంచంలో కాని లేరు. దీన్ని మార్చాలని మేము భావిస్తున్నాము. అందుకే కులగణన, ఆర్థిక సర్వే జరిపించాలని నిర్ణయించుకున్నాము అని రాహుల్ తెలిపారు. రైతులకు వారి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, రుణ మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తాము ఇస్తున్న హామీలు ఇవేనని, వీటితో మీ జీవితాలు మార్చివేస్తామని ఆయన ప్రకటించారు.

## కెసిఆర్ భాష మార్చుకో

పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నామా నాగేశ్వరరావు మంత్రి అవుతారని కేసీఆర్ చెబుతున్నారని, ఏ పార్టీ నుంచి మంత్రి అవుతరో చెప్పాలన్నారు. ఆయన సోయి ఉండే మాట్లాడుతు న్నారా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంత వటం ఖాయమన్నారు. ధనిక రాష్టాన్ని కేసీఆర్ చేతిలో పెడితే అప్పుల కుప్పగా మార్చారని దుయ్య బట్టారు. ఒక్క నెల కూడా మొదటి తారీఖున జీతాలు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచార ంలో కాకి అరిచినట్టుగా రైతుబంధు ఇవ్వలేదని విమర్శలు చేస్తున్నారని, ఇప్పటి వరకు 65 లక్షల మం ది రైతుల ఖాతాల్లో వేశామని, మిగిలిన వారికీ వేస్తున్నామని చెప్పారు. అబద్ధాల పునాదుల మీదే బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ మీద బురద చల్లడమే కేసీఆర్ లక్ష్య మని అన్నారు. ఎన్నికల కోడ్ పూర్తి కాగానే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు.

## అభివృద్ధిలో భారత్ ముందంజ

ప్రధానమంత్రి ఆవాస్ యోజనను కేసీఆర్ ఉపయోగించుకోలేదు. ఇప్పుడు పీఎంఏవై పథకాన్ని రేవంత్‌రెడ్డి కూడా ఉపయోగించుకోవట్లేదు‘ అని జేపీ నడ్డా విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్టాల్లో మతపరమైన రిజర్వేషన్ల కారణంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని జేపీ నడ్డా అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పారు. మోదీ రిజర్వేషన్లు రద్దు చేస్తారని రాహుల్ గాంధీ చెబుతున్నారని, అధి సరికాదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు న్యాయం చేసే విధంగా బీజేపీ పనిచేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సనాతన ధర్మానికి వ్యతిరేకమైన పార్టీ విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక నిజాయితీతో కూడిన పాలన అందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధిలో దేశాన్ని ఐదో స్థానంలో నిలిపిన ఘనత మోదీకే దక్కిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్ల ఇండ్లు నిర్మించామని అన్నారు. రానున్న ఐదేళ్లలో మరో 3 కోట్ల ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు రెడీ చేశామని చెప్పారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు అంగీకరించలేదని, ఇప్పటి రేవంత్ రెడ్డి సర్కారు కూడా యాక్సెప్ట్ చేయడం లేదని అన్నారు. తెలంగాణకు మూడు వందే భారత్ రైళ్లు ఇచ్చామని అన్నారు. పెద్దపల్లికి లాభం చేకూర్చేలా నిజామాబాద్ నుంచి పెద్దపల్లి మీదుగా ఇండోర్ కు రైలును ప్రారంభించనున్నామని నడ్డా చెప్పారు.

## పంటనష్టపోయిన రైతులకు పరిహారం

**హైదరాబాద్, మే6:** తెలంగాణలో పంట నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో పంట నష్టపోయిన బాధిత రైతులకు పంట నష్టం నిధులు విడుదల చేసింది ప్రభుత్వం. ఈ మేరకు జీవో విడుదల చేసింది. పంట నష్టం నిధులు విడుదల చేసేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15,814 ఎకరాల్లో పంట నష్టం జరుగగా.. 15,246 మంది రైతులకు రూ. 15.81 కోట్ల నిధులు విడుదల చేసింది ప్రభుత్వం. కాగా, రాష్ట్రంలో అత్యధికంగా కామారెడ్డిలో 10,000 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇకపోతే తెలంగాణలో రైతులకు ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఐదు ఎకరాలు పైబడిన రైతులు అందరికీ ఈ నిధులు జమ అయినట్లుగా ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా నిధులను మే 6 నుంచి రైతుల అకౌంట్లలో జమ చేస్తామని ప్రభుత్వం ఇంతకుముందే ప్రకటించింది. 3 రోజులపాటు 39 లక్షల ఎకరాలకు నిధులు పంపిణీ జరగనుంది. ఇందుకోసం ప్రభుత్వం రూ.2 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా. రైతు భరోసాను బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధుగా పిలిచేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధులను సకాలంలో రైతులకు జమ చేయలేదని బీఆర్ఎస్ కీలక నేతలు ఇటీవలి ఎన్నికల ప్రచారంలో తరచూ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కొద్ది రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆ నిధులను డిసెంబరులోనే జమ చేయడం మొదలుపెట్టామని.. మొత్తం 69 లక్షల మంది రైతులకు గాను ఇప్పటివరకు 65 లక్షల మందికి అందించినట్లు స్పష్టం చేశారు. మిగిలిన 4 లక్షల మంది ఖాతాల్లోకి మే 9వ తేదీలోపు రైతు భరోసా నిధులను వేస్తామని చెప్పారు. ఖమ్మం నుంచి అలంపూర్ వరకు ఏ ఒక్క రైతుకు రైతు భరోసా నిధులు అందకపోయినా తాను హైదరాబాద్ లోని అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి.. బహిరంగ చర్చలో పాల్గొని, ముక్కు నేలకు రాసేందుకు సిద్ధమని అన్నారు. ఒకవేళ 9లోపు రైతులందరికీ మిగిలిన రూ.7,500 కోట్లు జమ చేస్తే.. తమకు కేసీఆర్ క్షమాపణలు చెప్పగలరా అని సవాలు విసిరారు. కేసీఆర్ ముక్కు నేలకు రాసేందుకు సిద్ధమా‘ అని ప్రశ్నించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా హోమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఏర్పాట్లు పూర్తి చేశామని ఎలక్షన్ కమిషన్ చెప్తోంది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామంటోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామంటుంది. ఎన్నికల నిర్వహణలో మూడు లక్షల మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొంది. ఎన్నికల విధుల్లో ఉన్నవారు దాదాపు 2,40,000 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం అప్లై చేసుకున్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా హోమ్ ఓటింగ్ వేయడానికి 24,000 మందికి పైగా అప్లై చేసుకుంటే 23 వేల మందికి మాత్రమే అవకాశం కల్పించింది ఎలక్షన్ కమిషన్. మరో వెయ్యి మందికి వివిధ కారణాలవల్ల తిర్కరించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ పక్రియ ఎలా సాగుతుందో ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు సిఈఓ వికాస్ రాజ్. ఇందులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడానికి హైదరాబాద్ అబిడ్స్?లో ఉన్న ఓ పాఠశాలలో ఫెసిలిటేషన్ సెంటర్స్?ను సందర్శించి స్టాం÷-రగ్ రూమ్, డేటా ఎంట్రీ, పోస్టల్ బ్యాలెట్ పక్రియ, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఎంతమంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగుల కోసం వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మే 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వారిగా ఈవీఎం రాండమైజేషన్ జరిగిందని, బ్యాలెట్ కమిషనింగ్ పక్రియ మొదలు అయిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు త్రాగునీరు, షెడ్స్, మెడికల్ బృందాలు, షామియాన, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశించామన్నారు.

# సంక్షోభంలో ఏపి వ్యవసాయరంగం

**- సమగ్రమైన ప్రణాళిక లేని పార్టీలు - పోలవరంపై దోబూచులాటలు - నిర్వాసితులను గాలికొదిలేసిన ప్రభుత్వాలు**

**అమరావతి,మే6:** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయరంగం, రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో వున్నది. నీటిపారుదల రంగాన్ని తెలుగుదేశం ప్రభుత్వం, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ నిర్లక్ష్యం చేశాయి. కౌలు రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటే స్వామినాథన్, జయతీ ఘోష్, రాధాకష్ణన్ కమిటీల సిఫార్సులు అమలు జరపాలి. రైతులందరికీ రుణాలు, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. కౌలు రైతుల కోసం 2011లో చేసిన చట్టం గానీ, 2019లో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన చట్టం గానీ ఉపయోగపడలేదు. కౌలురైతులకు భూయజమాని సంతకం వుండాలనే నిబంధన వలన రుణాలు అందటంలేదు. కౌలు రైతులందరికీ భూయజమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా బ్యాంకుల రుణాలు కల్పించాలి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధార, వెలిగొండ, హంద్రి-నీవా, గాలేరు-నగరి మొదలైన ప్రాజెక్టులతో పాటు మధ్య-చిన్న తరహా నీటి ప్రాజెక్టులను కూడా తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. ఉదాహరణకు ఇరిగేషన్‌కు బ్జడెట్‌లో గత నాలుగేళ్లలో రూ.61,573 కోట్లు కేటాయించి, రూ.32,059 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం దారుణమైన విషయం. ప్రాజెక్టుల ద్వారా జలాలను వినియోగించకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అసాధ్యం. విభజన చట్టంలో సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. పర్యావరణ, అటవీ, పునరావాస, పునర్నిర్మాణ అనుమతులకు కేంద్రానిదే బాధ్యత అని పేర్కొన్నారు. 2017-18 సవరించిన అంచనాల ప్రకారం మొత్తం వ్యయం రూ.55,606 కోట్లుగా అంచనా వేశారు. దీనిలో భూసేకరణకు, పునరావాసానికి రూ.33 వేల కోట్లు ప్రతిపాదించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు పునరావాసం కల్పించటం అతి పెద్ద అంశం. 373 గ్రామాలలో 1,05,000 కుటుంబాలు నిర్వాసితులుగా మారతాయి. ఇప్పటికి కేవలం 8,000 కుటుంబాలకు మాత్రమే పునరావాసం జరిగి 9 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పునరావాసం జరగకుండా పోలవరం ప్రాజెక్టు పూర్తికాదు. పునరావాసానికి కేంద్రప్రభుత్వం బాధ్యత వహించాలని విభజన చట్టం తెలుపగా, నిధులతో మాకు సంబంధంలేదని కేంద్రప్రభుత్వం వివరిస్తున్నది. ఈ వారంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్వాసితుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రజలపై 'సెస్సు' విధిస్తామని ప్రతిపాదించడం దారుణమైన విషయం. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి న్యాయంగా రావలసిన హక్కులను సాధించుకోకుండా, ఈ రకమైన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రజల హక్కులను దెబ్బతీస్తాయి. విశాఖపట్నం ఉక్కు కర్మగారాన్ని 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదంతో అనేక త్యాగాల ద్వారా సాధించుకున్నాము. ఆనాటి ఉద్యమంలో 32 మంది మరణించి ప్రాణత్యాగం చేశారు. 64 గ్రామాలకు చెందిన రైతులు ఉక్కు కర్మాగారం కోసం 26 వేల ఎకరాలు ఇచ్చి త్యాగం చేసి, నిర్వాసితులుగా మారారు. ఇప్పుడు ఉక్కు కర్మాగారం ఆస్తుల విలువ రెండు లక్షల కోట్లకు పైగా ఉంటుంది. ఉక్కు కర్మాగారం వలన విశాఖ నగరం, గాజువాక వంటి ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయి. ఉక్కు కర్మాగారానికి స్వంత గనులు ఇవ్వకుండా, వివక్షత చూపటంతో ఉక్కు కర్మాగారం కొంత మేరకు నష్టాలు ఎదుర్కొన్నది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరిస్తామని, జిందాల్-అదానీ వంటి క్రోనీ పెట్టుబడిదారులకు అమ్మేస్తామని ప్రకటించడం దారుణమైన విషయం. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత వెయ్యి రోజులకు పైగా పెద్ద ఉద్యమం జరుగుతున్నది. వామపక్షాలు ప్రధాన పాత్ర వహించాయి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ పట్ల, అభివృద్ధి పట్ల మూడు ప్రాంతీయ పార్టీలు స్పష్టంగా లేవు. 'సంక్షేమమే' మొత్తం అభివృద్ధి అన్న విధంగా వ్యవహరిస్తున్నాయి. వ్యక్తిగత దూషణలు, నిందలతో ఎన్నికల ప్రచారం చేస్తున్నాయి. కులతత్వాన్ని రెచ్చగొడుతున్నాయి. అదే సమయంలో 'ఇండియా' వేదికలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే 'ఆంధప్రదేశ్‌కు ప్రత్యేక హోదా' కల్పించే ఫైల్‌పై సంతకం చేస్తామని ప్రకటించింది. విభజన హామీలు అమలు చేస్తామని ప్రకటించలేకపోతున్నారు. ప్రజలు, ప్రజాసంఘాలు, వామపక్ష సంఘాలు, దళిత-బహుజన సంఘాలు, అభ్యుదయ వాదులు, మేధావులు అందరూ కలసి ఆంధప్రదేశ్ సమగ్ర అభివృద్ధి కోసం జరిగే కృషిలో భాగస్వాములై, రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలి.

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిప్పులవాన

**- ప్రతాపం చూపిస్తున్న భానుడు**

**- అక్కడక్కడా వర్షాలతో కొంత చల్లని వాతావరణం - తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడే ఛాన్స్**




**హైదరాబాద్,మే6:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భానుడు నిప్పులు కురిపిస్తోన్న వేళ హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రజలకు కూల్ న్యూస్ అందించింది. రాగల 5 రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించిన అధికారులు.. ఈ మేరకు ఆయా జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, కొన్ని జిల్లాల్లో వడగాలులు కూడా కొనసాగే అవకాశాలున్నాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అటు, ఆదివారం ములుగు జిల్లా భారీ వర్షంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల గాలి వేగానికి ఇళ్ల పైకప్పులు ధ్వంసమయ్యాయి. ఆకస్మిక వర్షాలతో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

అయితే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం సిద్దిపేట, రంగారెడ్డి, భువనగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. బుధ, గురువారాల్లోనూ పలు చోట్ల భారీ, మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. మరోవైపు, ఏపీలోనూ అధిక ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్న క్రమంలో అమరావతి వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ద్రోణి ప్రభావంతో ఈ నెల 7న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, చిత్తూరు, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని తెలిపారు. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించారు. ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలతో పాటు గంటకు 40 - 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. అటు, ఇప్పటికే ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతి సహా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి.

# నీట్ ఫలితాలు జూన్ 14న వెల్లడి

**జాతీయ పరీక్ష సంస్థ ప్రకటన**

**హైదరాబాద్,మే6:** నీట్ ఫలితాలు జూన్ 14న వెల్లడిస్తామని జాతీయ పరీక్ష సంస్థ ప్రకటించింది. ఈ నెలాఖరులోగా నీట్ 'కీ' విడుదలయ్యే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా 704 మెడికల్ కాలేజీల్లో 1,07,948 ఎంబీబీస్ సీట్లున్నాయి. ఒక్కో సీటుకు సగటున 21 మంది పోటీ పడుతున్నారు. ఈ ఏడాది కూడా అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ మంది నీట్‌కు హాజరయ్యారు. 13 లక్షల మంది అమ్మాయిలు, 10 లక్షల మంది అబ్బాయిలు ఉన్నారు. ఎంబీబీఎస్, ఆయుష్, బీడీఎస్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది పైచిలుకు విద్యార్థులు హాజరైనట్లు సమాచారం. ఈసారి ప్రశ్నపత్రం చాలా కఠినంగా ఉందని, ముఖ్యంగా ఫిజిక్స్‌లో కఠినమైన ప్రశ్నలు ఇచ్చినట్లు నీట్ నిపుణులు చెబుతున్నారు. మొత్తం 720 మార్కులకు ఈసారి 700 దాటడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు వస్తే చాలని పేర్కొంటున్నారు. నీట్‌లో గత రెండుసార్లు కెమిస్ట్రీ ప్రశ్నలు చాలా కఠినంగా ఉండగా ఫిజిక్స్ తేలిగ్గా ఇచ్చారు. ఈసారి ఫిజిక్స్‌లో థియరీటికల్, ట్విస్ట్ చేసి ప్రశ్నలు ఎక్కువగా ఇచ్చారని, ఈ తరహా ప్రశ్నలను అర్థం చేసుకొని జవాబు ఇవ్వడానికి ఎక్కువ సమయం పడుతుందని విద్యార్థులు అంటున్నారు. కెమిస్ట్రీ ప్రశ్నలు తేలిగ్గా ఇచ్చారని చెబుతున్నారు. జువాలజీ నుంచి రెండు ప్రశ్నలు సిలబస్‌లో లేనివి ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. ఇప్పటిదాకా బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో వచ్చిన మార్కుల క్రమాన్ని బట్టి మొదటి ర్యాంకు ఇచ్చేవారు. ఈసారి ఆ పద్ధతి మార్చారు. బోటనీ, జువాలజీలో అందరూ సరైన జవాబులిచ్చి.. సమంగా మార్కులు సాధిస్తున్నారు. దాంతో కఠినంగా ఉండే ఫిజిక్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా మొదటి ర్యాంకును నిర్ణయించనున్నారు. ఈ ఏడాది పూర్తి మార్కులు (720) సాధించడం సాధ్యం కాకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో రెండుసార్లు 710-720 మధ్య చాలామంది స్కోర్ చేశారని, ఈసారి 700 దాటడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో 8,490 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. ఈ ఏడాది మరికొన్ని పెరిగి 9 వేలకు చేరే అవకాశం ఉంది. రాష్ట్రం నుంచి ఈ ఏడాది సుమారు 80 వేల మంది పరీక్ష రాసినట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు వస్తే చాలని నిపుణులు చెబుతున్నారు. గత ఏడాది 450 మార్కుల వరకు ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీటు వచ్చింది. నీట్ రాసిన విద్యార్థుల సంఖ్య బట్టి తెలంగాణలో ఒక్కో సీటుకు సగటున 8 మంది పోటీపడుతున్నారు.ఎప్పుడూ రసాయనశాస్త్రం నుంచి కఠినమైన, తికమకపెట్టే ప్రశ్నలు అడిగేవారు. ఈసారి భౌతికశాస్త్రం నుంచి అటువంటి ప్రశ్నలు అడిగారు. గతంలో మాదిరిగా ఎక్కువ స్కోర్ చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. 700 మార్కులు పైగా తెచ్చుకోవడం ఈసారి అంత తేలిక కాదు. మన దగ్గర 80 వేల మంది హాజరైతే 20 వేల మందే చాలా గట్టిగా ప్రిపేర్ అయ్యేవారుంటారు. 440 మార్కులపైన తెచ్చుకోగలిగితే కన్వీనర్ కోటాలో సీటు వస్తుంది. గత ఏడాది నీట్ కటాఫ్ 137 మార్కులు ఉండగా.. ఈసారి అది 140-145 మధ్య ఉండే అవకాశం కనిపిస్తోంది.

# బిజెపి గురించి వ్యతిరేకంగా మాట్లాడితే కష్టమే

**- ఇడి.ఐటి రైడ్స్‌తో బెదరిస్తున్నారు - మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘురామ**

**ఖమ్మం,మే6:** బీజేపీ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే ఈడీ, ఐటీ రైడ్స్ చేయిస్తున్నారంటూ బీజేపీపై కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బిజెపి తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ప్రసాద్ హైట్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి హాజరయ్యారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రసాద్ హైట్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. ఈ సందర్భంగా రఘురాంరెడ్డి మాట్లాడుతూ నగరంలో ఉండేవారు చాలా చైతన్య వంతులన్నారు. బీజేపీ గురించి మాట్లాడితే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విరుచుకుపడ్డారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం అంటున్నారని.. 10 ఏళ్లు అధికారంలో ఉండి కొత్తగూడెం రైల్వే లైన్‌ను ఎందుకు వేయించలేదని ప్రశ్నించారు. రాముడిని కొలిచేది తామే అన్నట్లు రాముడిని రాజకీయాల్లోకి బీజేపీ లాగుతోందని మండిపడ్డారు. గతంలో గ్యాస్ ధర కేవలం రూ.500 ఉండేది, బీజేపీ వచ్చాక మాత్రం ఆ ధర అందలానికి ఎక్కిందన్నారు.

# జార్ఖండ్‌లో కట్టలుకట్టలుగా నోట్లు

**మంత్రి అనుచరుడి ఇంట్లో 25కోట్లు పట్టివేత**

**రాంచి,మే6:** ఝూర్ఖండ్‌లో ఓ మంత్రి సహాయకుడి ఇంట్లో కుప్పలు కుప్పలుగా నోట్ల కట్టలు కనిపించాయి. రాజధాని రాంచీలో పలు చోట్ల ఈడీ సోదాలు నిర్వహించి ఈ నగదుని జప్తు చేసింది. మనీలాండరింగ్ కేసులో ఈ సోదాలు చేపట్టారు ఈడీ అధికారులు. మొత్తంగా రూ.25 కోట్ల నగదుని స్వాధీనం చేసుకున్నారు. ఝూర్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలమ్‌గిర్ ఆలమ్ సహాయకుల ఇళ్లలో పెద్ద ఎత్తున నగదు దాచి పెట్టారన్న అనుమానంతో రెయిడ్స్ చేసింది ఈడీ. గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన మాజీ చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర రామ్‌కి ఈ మనీలాండరింగ్ కేసుతో సంబంధం ఉన్నట్టు గుర్తించారు. ఇప్పటికే వీరేంద్ర రామ్‌ని 2023 ఫిబ్రవరిలో ఈడీ అధికారులు మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ చేశారు. ఈ సోదాల్లో దొరికిన నగదు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మంత్రి వ్యక్తిగత సహాయకుడు సంజీవ్ లాల్ ఇంట్లో ఈ నోట్ల కట్టలు దొరికాయి. కాంగ్రెస్ నేత అయిన ఆలమ్‌గిర ఆలమ్ పకూర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. యితే...ఈ సోదాలపై బీజేపీ విమర్శలు మొదలు పెట్టింది. ఝూర్ఖండ్‌లో అవినీతి ఇంకా అంతమైపోలేదని, ఎన్నికల సమయంలో ఈ స్థాయిలో నగదు దొరకడమేంటని ప్రశ్నిస్తోంది. రాంచీలో ఒకేసారి 9 చోట్ల ఈ సోదాలు చేశారు ఈడీ అధికారులు. ఈ మనీలాండరింగ్ కేసుతో సంబంధం ఉన్న ఇంజనీర్ ఇళ్లలో రెయిడ్స్ నిర్వహిస్తున్నారు. 'ఝూర్ఖండ్‌లో అవినీతి ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎన్నికల కోసం భారీగా ఖర్చు చేసేందుకే ఈ డబ్బులన్నీ ఇలా దాచి పెట్టుంటారు. ఎన్నికల సంఘం కచ్చితంగా వీళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి'

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బాధితుడిని

**మాజీ ఐఎఎస్ పివి రమేశ్ సంచలన వ్యాఖ్య**

**అమరావతి,మే6:** ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులకు ముప్పు అంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లో భూవివాదాలు కూడా వరుసగా బయటపడుతున్నాయి. తాజాగా ఈ యాక్ట్‌పై మాజీ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ సంచలన ట్విట్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లో తాను బాధితుడినే అని పేర్కొన్నారు. తన తల్లిదండ్రుల భూములపై హక్కు లేకుండా చేస్తున్నారంటూ మాజీ ఐఏఎస్ మండిపడ్డారు. 'నేను ప్రత్యక్ష బాధితుడిని. కృష్ణా జిల్లా విన్నకోట గ్రామంలో చనిపోయిన నా తల్లిదండ్రుల పట్టా భూములను మ్యుటేషన్ చేసేందుకు రెవెన్యూ అధికారులు నిరాకరించారు. తహశీల్దార్ నా దరఖాస్తును తిరస్కరించారు. ఆర్డీవో పోస్ట్ ద్వారా పంపిన పత్రాలను తెరవకుండానే తిరిగి ఇచ్చేశారు. నా తల్లిదండ్రుల భూములపై నాకు హక్కు లేకుండా చేస్తున్నారు. ఐఏఎస్ అధికారిగా 36 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు సేవలందించిన ఓ అధికారి పరిస్థితి ఇలా ఉంటే, సామాన్య రైతుల దుస్థితిని ఊహించలేం' అంటూ పీవీ రమేష్ ఆవేదనతో ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం

**మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కారు**

**ఎన్నికల ప్రచారంలో మండిపడ్డ కెటిఆర్**



**సిరిసిల్ల,మే6:** కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపెట్టి.. మోచేతికి బెల్లం పెట్టి మోసపూరిత హామీలతో గెలిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ఒక్కటి అమలు చేసి మొగుళ్లకు మహిళకు తాకులాట పెట్టిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయా? చెప్పాలరన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతి నగర్, గాంధీచౌక్, తెలంగాణ చౌక్‌లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి.. కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. నేత కార్మికుల కోసం రూ.3వేలకోట్లు ఖర్చు చేసి కార్మికులను కాపాడుకున్నామన్నారు. ఐదేళ్లలో రూపాయి మందు పంచలేదని.. మీరు నాకు ఇచ్చిన దయ అన్నారు. రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్లనేనన్నారు. సిరిసిల్ల పట్టణం అతి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. అబద్దాలు చెపితే డిజిటల్ ప్రపంచలో ఒక్క నిమిషాల్లో దొరికిపోయారన్నారు. అన్నమో రామచంద్ర అనే పరిస్థితి వచ్చిందని.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ని పట్టుకొని పట్టుకొని కాంగ్రెస్ నేతలు అనేక మాటలు, బూతులు మాట్లాడుతుందంటూ మండిపడ్డారు. వందరోజుల్లో రైతు రుణమాఫీ, పింఛన్లు వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ఓట్లు చేసుకునేటప్పుడు ఒక లెక్క.. ఓట్లు వేయించుకున్నాకా ఒక లెక్క ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అంటూ విమర్శించారు. కేసీఆర్ మళ్లీ కావాలంటే మే 13 13న కారు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. అప్పుడే తెలంగాణలో శాసించే అధికారం వస్తుందన్నారు. -ాముడు అందరివాడని.. మతం పేరుతో ఓట్ల రాజకీయం చేస్తున్నారన్నారు. వేములవాడ రాజన్న, కొండగట్టు దేవాలయాలు బీజేపీకి పుట్టకముందు నుండే ఉన్నాయన్నారు. సిరిసిల్లలో అనేక అభివృద్ధి పనులు చేసినా, బీజేపీ ఒక్క పనికి చేసిందా..? ఒక్క శిలాఫలకం వేయని వారికి ఎందుకు ఓటు వేయాలన్నారు. మోదీ ముడిచమురు ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ రేట్లపై పన్నులు వేసి వసూలు చేశారని విమర్శించారు. మనకు ప్రధానమంత్రి కాదని.. పిరమైన ప్రధానమంత్రి అంటూ విమర్శించారు. అప్ కీ బార్ 420 అంటున్నారని.. అక్కరకు రాని సుట్టాలకు ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.

# వరంగల్‌కు ఎయిర్‌పోర్టు ఇవ్వకుండా మోసం

**- బిజెపి పదేళ్ల పాలనలో ఒరిగిందేమీ లేదు**

**- వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా - బిఆర్ఎస్ అభ్యర్థి సుధాకర్ రావు**

**వరంగల్,మే6:** వరంగల్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని పార్టీ అభ్యర్థి సుధీర్ కుమార్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. తాను స్థానికుడినని, తన బర్త్ సర్టిఫికేట్ తనకు ఇక్కడే దొరుకుతుందని, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు స్థానిక సర్టిఫికెట్ ఇక్కడ దొరకదన్నారు. తనపై భూకబ్జా ఆరోపణ లేవని, అలాంటివి భవిష్యత్‌లో కూడా చేయని స్పష్టం చేశారు. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు ఇవ్వకుండా బీజేపీ మోసం చేసిందన్నారు. ఎయిర్‌పోర్టు వస్తే వరంగల్ ముఖచిత్రమే మారిపోతుందని చెప్పారు. అజంజాహి మిల్లును కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేసిందని విమర్శించారు. వరంగల్‌లో అనేక సహజ వనరులు ఉన్నా.. ఎగుమతి కావట్లేవని చెప్పారు. సింగరేణి బొగ్గుకు అధిక ధర రావడం లేదని, ఇక్కడ పండే వరి, మిర్చి పంటలకు ధర రాక రైతులు నష్టంపోతున్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి, బీఆర్ఎస్‌కు మాత్రం ఒకే రాష్ట్రం.. ఒకే అజెండా అని స్పష్టం చేశారు.

# పరస్పర విమర్శలకే నేతల ప్రాధాన్యం







ఎన్నికల్లో అన్ని అంశాలు పక్కకు పోతున్నాయి. దూషణల పర్వం విపరీతంగా ముందుకు పోతోంది. ఎంత ఎక్కువగా దూషిస్తే అంతగా పాపులారిటీ అన్న పంథాలో పార్టీలు, వాటి నేతలుముందుకు సాగుతున్నారు. రాజకీయాల్లో ఇలాంటి అవాంఛనీయ వ్యవహారాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రధాని మోడీ సైతం ఇదే పంథాలు సాగుతున్నారు. ఎపిలో జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పరస్పర దూషణలు చేసుకోవడంతోనే ప్రచారాన్ని హైటెల్ చేస్తున్నారు. తెలంగాణలో కూడా ఇదే తరహా పరిస్థితి ఉంది. అధికార కాంగ్రెస్, విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పదేపదే విమర్శలతో కాలం గడుపుతున్నారు. సవాళ్లు విసరుతున్నారు. నిజానికి ప్రజలకు ఇవన్నీ అవసరం లేదు. ఏం చేస్తారో చెప్పాలి. ఏం చేశామో చెప్పాలి. ఎపినే తీసుకుంటే..రాష్ట్ర విభజన తరువాత 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం మిగిలిన అంశాలను విస్మరించి కేవలం రాజధాని భూముల సమీకరణ, సింగపూర్ నమూనా తదితర అంశాలకే పరిమితమైంది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఆలోచనలు చేయలేదు. 2019-2024 మధ్య పాలించిన వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 'బటన్ నొక్కుడు' పరిమితమై మిగిలిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేసింది. మౌలిక వసతులలో భాగంగా కనీసం రోడ్ల నిర్మాణం కూడ చేయలేదు. టిడిపి-జనసేన కూటమి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో అభివృద్ధికి అవసరమైన అంశాలను తాము విస్మరించిన తీరును ప్రజలు గుర్తించకుండా ఉండటానికే ఎన్నికల ప్రచారంలో పరస్పర దూషణలు, వ్యక్తిగత దూషణలు చేసుకుంటున్నాయి. అభివృద్ధి అంశాలను ప్రస్తావించకుండా కేవలం సంక్షేమ అంశాలకే పరిమితమైనారు. అభివృద్ధి- సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే ఉద్దేశం మూడు ప్రాంతీయ పార్టీలకు లేకపోగా, మూడు పార్టీలు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి అంటకాగటంపైనే దృష్టి సారించారు. మోడీ ముందు మోకరిల్లే రాజీకాయలకు పరిమితం అయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి స్పష్టమైన విధానాలు ప్రకటించలేక పోతున్నారు. మూడు ప్రాంతీయ పార్టీలు విస్మరించిన అంశాలపై వాటిని నిలదీయాల్సిన అవసరముంది.సాధారణంగా ప్రాంతీయ పార్టీలు ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షల నుంచి ఉద్భవించి, తమ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం పోటీ పడతాయి. తెలుగుదేశం పార్టీ 1982లో 'ఆంధ్రుల ఆత్మగౌరవం' నినాదంతో ఏర్పడింది. ఉమ్మడి ఎపిలో పార్టీ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జీవితాంతం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన అందించారు. కానీ పదవీచ్యుడుతు కావడంతో ఆయన ప్రతిభ పోయింది. చంద్రబాబు హయాంలో కొంత అభివృద్ధి సాగింది. కానీ జగన్ పాలనలో విడివడ్డ ఎపి అప్పులకుప్పగా మారింది. తెలంగాణలో కెసిఆర్ అభివృద్ధి ముసుగేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసింది. 1980వ దశకంలో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వానగల కేంద్రప్రభుత్వ ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా ఎన్.టి.రామారావు, జ్యోతిబసు, రామకృష్ణ హెగ్డే, మొదలగు నాయకులు సమావేశాలు జరిపి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో మార్పు తెచ్చి, రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఇచ్చేలా సర్కారియా కమిషన్‌ను నియమించిన సంగతి తెలిసిందే. మోడీ అధికారంలోకి వచ్చాక నీతి ఆయోగ్ ఏర్పాటు చేశారు. ప్రణాళికా సంఘాన్ని తొలగించారు. కానీ రాష్ట్రాలకు చేయూతనిచ్చి అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇకపోతే తాజా ఎన్నికల్లో కూడా అభివృద్ధి నినాదం వెనక్కి పోయింది. మూడు ప్రాంతీయ పార్టీల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను విస్మరించాయి. గత పదేళ్లుగా ప్రత్యేక హోదా, విభజన చట్ట హామీల అమలు, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ, పోలవరం నిర్మాణం మొదలగు అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి, పోరాడి హక్కులను సాధించుకోవడానికి బదులు కేంద్రానికి సాగిలబడ్డాయి. భావితరాలకు అన్యాయం చేసేవిధంగా మూడు ప్రాంతీయ పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలలో ఈ అంశాలు కనిపించలేదు. ప్రత్యేక హోదా గురించి మూడు ప్రాంతీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలలో చేర్చలేదు.ప్రత్యేక హోదా వలన రాష్ట్రంలో పారిశ్రామిక రాయితీలు, పన్ను రాయితీలు లభించి పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. ప్రత్యేక హోదా కోసం గత దశాబ్ద కాలంలో అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ వాటిని అణచివేయడానికే ప్రయత్నించారు. ఒక్కసారి కూడా ప్రత్యేక హోదాపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించటానికి ప్రయత్నించలేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలలో ప్రత్యేక హోదాను విస్మరించటం శోచనీయం.త దశాబ్ద కాలంలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగలేదు. మూడు ప్రాంతీయ పార్టీలకు పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పనపై స్పష్టమైన దృక్పథం లేదు. రాష్ట్రంలో ఐ.టి రంగం, ఫార్మా రంగం, టెక్స్‌టైల్స్, వ్యవసాయాధారిత పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకోలేదు. విశాఖపట్నంతో పాటు తిరుపతి, అనంతపురం, ప్రకాశం జిల్లాలో దొనకొండ, గన్నవరం తదితర ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. నిరుద్యోగులకు ప్రభుత్వ శాఖలలో ఖాళీగా వున్న ఉద్యోగాలతో పాటు, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయటం ద్వారా ఉపాధి కల్పించాలి. పెద్ద సంఖ్యలో ఉన్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్‌తో ఉద్యోగ భద్రత కల్పించాలి. అనేక రాష్ట్రాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో సిపిఎస్ రద్దు గురించి 2014-19 మధ్య తెలుగుదేశం, 2019-2024 మధ్య వైఎస్ఆర్ ప్రభుత్వం మాట తప్పాయి. ఇప్పుడు ఎన్నికల మ్యానిఫెస్టోలలో సిపిఎస్ గురించి చర్చిస్తామని చెప్పారు తప్పితే రద్దు చేస్తామని మూడు పార్టీలూ పేర్కొనలేదు. ఇక తెలంగాణలో ఇదే పరిస్తితి నెలకొంది. పరస్పర విమర్శలు చేసుకోవడంతోనే కాలం గడిపేస్తున్నారు. ఈ క్రమంలోప్రజలే దీనిని గుర్తించి ఓటేయాలి. చైతన్యం ప్రదర్శించాలి.


# యూపిలో అత్యధిక సీట్లు గెలుపొందడమే లక్ష్యం

**- అన్ని పార్టీల దృష్టి యూపి స్థానాలపైనే - ప్రముఖులను అందించిన రాష్ట్రంగా గుర్తింపు**

**- అయోధ్య రామాలయ నిర్మాణంతో మారిన పరిస్థితులు**







**లక్నో,మే6:** దేశానికి అనేక మంది ప్రధాన మంత్రులను అందజేసిన రాష్ట్రంగా యూపికి పేరుంది. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ముందు ఆ రాష్ట్రంలో ఉన్న 80 ఎంపి సీట్లలో మెజార్టీ సీట్లు సాధించాలి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అతిపెద్ద రాష్ట్రంలో పెద్ద ప్రాంతీయ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలు ఈ రాష్ట్రం నుంచే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అందుకే వారు పోటీ చేసే నియోజకవర్గాలు దేశవ్యాప్తంగా విస్తృత చర్చకు, ఆసక్తికి కారణమయ్యాయి. మొత్తం 80 లోక్‌సభ స్థానాలున్న ఉత్తర్ ప్రదేశ్‌లో ముఖ్యనేతలు పోటీ చేస్తున్న నియోజకవర్గాలపై ఇప్పుడు అందిర దృష్టి ఉంది. వారణాసిలో మరోమారు ప్రధాని మోడీ పోటీచేస్తున్నారు. వయనాడ్‌లో పోటీ చేస్తున్న రాహుల్ రాయబరేలిలో కూడా పోటీకి దిగారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న నియోజకవర్గం వారణాసి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగానే కాదు, భూమ్మీద వేల ఏళ్లుగా మనుగడలో ఉన్న చారిత్రక నగరంగానూ వారణాసి ప్రసిద్ధిగాంచింది. 2014లో మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లోని వడోదర లోక్‌సభ నియోజకవర్గంతో పాటు వ్యూహాత్మకంగా వారణాసిలోనూ పోటీ చేశారు. ఈ చర్య ఉత్తర్‌ప్రదేశ్‌లో అత్యధిక సీట్లు గెలుపొంది కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దోహదపడింది. 2019లో మరోసారి పోటీ చేసి గెలుపొందగా, ఇప్పుడు మూడోసారి మోదీ మళ్లీ పోటీ చేస్తున్నారు. జూన్ 1న చివరి విడతలో భాగంగా పోలింగ్ జరుపుకోనున్న ఈ నియోజకవర్గంలో మోదీని మరింత భారీ మెజారిటీతో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు శ్రమిస్తున్నాయి. మోదీని ఓడించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా జట్టుకట్టిన విపక్షాలు.. ఈ నియోజకవర్గంలోనూ ఐక్య పోరాటం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌ను గెలిపించడం కోసం ఆ పార్టీతో పాటు రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ సమాజ్‌వాదీ కూడా శ్రమిస్తోంది. అజయ్ రాయ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగానూ ఉన్న విషయం గమనార్హం. ప్రధాని మోదీ మే 14న నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 'అబ్‌కీ బార్ దస్ లాఖ్ పార్' అంటూ మొత్తం 10 లక్షల ఓట్లు దాటి మోదీకి పోలయ్యేలా రాజకీయ నినాదంతో బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తద్వారా 7 లక్షలకు పైగా మెజారిటీ సాధించవచ్చన్నది వారి ఆలోచనగా కనిపిస్తోంది. 1991 నుంచి ఈ స్థానంలో బీజేపీయే గెలుపొందుతూ వస్తున్నప్పటికీ 2004లో మాత్రం ఓటమిపాలైంది. మోదీ హయంలో కాశీలో జరిగిన అభివృద్ధి, కాశీ విశ్వనాథ్ కారిడార్ ఏర్పాటు, నగరంలో మౌలిక వసతులు, విమానాశ్రయం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, ఆధునీకరణతో పాటు నగరంలో ఎక్కడికక్కడ వంతెనల నిర్మాణం గురించి కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. అయోధ్య నిర్మాణం తరవాత పరిస్థితులు బిజెపికి అనుకూలంగా మారాయి. రాహుల్ గాంధీ గత 2 దశాబ్దాలుగా పోటీ చేస్తూ వచ్చిన అమేఠీలో గత ఎన్నికల్ల స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు.. రాయ్‌బరేలికి ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గంలో ఆయన 2004 నుంచి పోటీ చేస్తూ వరుసగా 3 పర్యాయాలు గెలుపొందారు. అయితే 2019లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఆయన ఓడిపోయి పరాభవాన్ని ఎదుర్కొన్నారు. అయితే ఆయన కేరళలోని వాయనాడ్ స్థానం నుంచి కూడా పోటీ చేయడం, అక్కణ్నుంచి గెలుపొందడంతో కొంత ఊరట లభించింది. చివరకు అమేఠీ నుంచి తప్పుకుని, కిశోరీలాల్ శర్మకు చోటిచ్చారు. నాలుగు దశాబ్దాల తర్వాత గాంధీ-నెహ్రూ కుటుంబానికి చెందని వ్యక్తి కాంగ్రెస్ తరఫున తొలిసారిగా పోటీ చేస్తున్నారు. రాహుల్ గాంధీ తనను 2019లో గెలిపించిన వాయనాడ్‌తో పాటు తన తల్లి సోనియా గాంధీ వదిలిపెట్టిన రాయ్‌బరేలి నుంచి కూడా బరిలోకి దిగారు. ప్రధాన మంత్రులను అందిస్తూ, కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రంలో రాహుల్ గాంధీ పోటీకి విముఖత వ్యక్తం చేసినప్పటికీ.. పార్టీలో ఇతర సీనియర్ నేతల ఒత్తిడి, మిత్రపక్షాల ఒత్తిడితో సేఫ్ సీటుగా పరిగణిస్తున్న రాయ్‌బరేలిని ఆయన ఎంచుకున్నారు. జన్మతః పంజాబీ అయిన కేఎల్ శర్మ.. రాహుల్ గాంధీ జాతీయ రాజకీయాల్లో బిజీగా ఉన్న సమయంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అమేఠీ నియోజకవర్గంలో రాహుల్ గాంధీకి ప్రతినిధిగా పనిచేశారు. అలా నియోజకవర్గ ప్రజలతో 2 దశాబ్దాల అనుబంధం ఆయనకు ఉంది. అది కలిసొచ్చి స్మృతి ఇరానీని ఓడిస్తుందా లేక రాహుల్ గాంధీకి జరిగిన పరాభవమే ఆయన కూడా ఎదుర్కోవాల్సి వస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. యూపీఏ చైర్‌పర్సన్‌గా ప్రధాని కార్యాలయాన్ని సైతం తన గుప్పిట్లో పెట్టుకుని చక్రం తిప్పిన సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గమే రాయ్ బరేలి. వయోభారం దృష్ట్యా ప్రత్యక్ష ఎన్నికలకు దూరమై, ఆమె రాజస్థాన్ నుంచి పెద్దల సభ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర రాజధాని లఖ్‌నవూ సైతం దేశంలోని హై-ప్రొ÷ల్ నియోజకవర్గాల్లో ఒకటి. ప్రస్తుతం కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గం సుదీర్ఘకాలంగా బీజేపీకి కంచుకోటగా మారింది. 1991 నుంచి వరుసగా బీజేపీయే ఇక్కడ గెలుపొందుతూ వస్తోంది. 1991, 1996, 1998, 1999, 2004 ఎన్నికల్లో బీజేపీ అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయి వరుసగా గెలుపొందుతూ వచ్చారు. అలా దేశానికి ప్రధానిని అందించిన నియోజకవర్గాల్లో ఒకటిగా నిలిచిన ఈ స్థానంలో 2014, 2019 ఎన్నికల్లో వరుసగా గెలుపొందిన రాజ్‌నాథ్ సింగ్, మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్నారు.ఆయనపై సమాజ్‌వాదీ పార్టీ నుంచి రవిదాస్ మెహ్రోత్రా పోటీ చేస్తున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పోటీ చేస్తున్న కన్నౌజ్ నియోజకవర్గం కూడా దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది. మే 13న జరగనున్న నాలుగవ విడత పోలింగ్‌లో ఈ నియోజకవర్గంలో ఎన్నికలు జరగనున్నాయి. తొలుత ఈ నియోజకవర్గం నుంచి ములాయం పరివారానికి చెందిన తేజ్ ప్రతాప్ యాదవ్ పేరును అభ్యర్థిగా ప్రకటించారు. అయితే నామినేషన్ల దాఖలుకు తేదీ సమీపించిన తర్వాత అకస్మాత్తుగా అఖిలేశ్ తెరపైకి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ ఇక్కడ సుబ్రతా పాఠక్‌ను అభ్యర్థిగా బరిలోకి దించింది. సుబ్రతా పాఠక్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో అఖిలేశ్ సతీమణి డింపుల్ యాదవ్‌ను 12,353 ఓట్ల స్వల్ప తేడాతో ఓడించగలిగారు. ఇప్పుడు అఖిలేశ్ స్వయంగా రంగంలోకి దిగడంతో పోటీ ఆసక్తికరంగా మారింది. లోక్‌సభ స్థానం యావద్దేశం దృష్టిని ఆకర్షించడానికి కారణం ఒక్కటే.. అది సమాజ్‌వాదీ వ్యవస్థాపకులు ములాయం సింగ్ యాదవ్ రెండున్నర దశాబ్దాలకు పైగా ప్రాతినిధ్యం వహించడంతో పాటు ఇప్పుడు ఆయన కోడలు డింపుల్ యాదవ్ పోటీ చేస్తుండడమే. మే 7న జరగనున్న 3వ విడత పోలింగ్‌లో ఈ నియోజకవర్గం ఉంది. ఆమెకు ప్రత్యర్థిగా భారతీయ జనతా పార్టీ నుంచి జైవీర్ సింగ్ బరిలో నిలిచారు. ఆయన ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నారు.

మైన్‌పురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్నారు.

# జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దు

**ప్రభుత్వంపై కోపాన్ని ఓట్ల రూపంలో చూపించాలి**

**రైతుల పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకు**

**ప్రజల ముందే తగులబెట్టిన చంద్రబాబు**



**కర్నూలు,మే6:** సైకో జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దని.. రాష్ట్ర ప్రభుత్వంపై కోపాన్ని, ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో చూపించాలని ప్రజలకు తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాల జిల్లా పాణ్యంలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ఆయన మాట్లాడారు. రైతుల పాసు పుస్తకాలపై జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఓ పాసు పుస్తకం ప్రతిని ఆయన చించి తగులబెట్టారు. 'రాష్ట్రంలో వ్యవస్థలన్నీ సర్వనాశనం చేశారు. కోడికత్తి, గులకరాయి నాటకాలాడారు. జగన్ నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ప్రజా వేదికను కూల్చేసి విధ్వంసానికి నాంది పలికారు. రాయలసీమలో 198 ప్రాజెక్టులు పూర్తిగా రద్దు చేశారు. ఐదేళ్లు జగన్ పరదాలు కట్టుకొని తిరిగారు. అబద్ధాలు చెప్పి ఇంకెంతకాలం మోసం చేస్తారు? మీ పాసు పుస్తకాలపై ఆయన ఫొటో ఎందుకు?అందుకే దాన్ని చించి తగులబెడుతున్నా. మీ భూములన్నీ కాజేస్తే చూస్తూ ఊరుకోవాలా?ఆస్తులు కొట్టేసేవాడు కావాలా? ఆస్తులు పెంచేవాడు కావాలా? జగన్ దోచేసిన డబ్బు ప్రజలకు చేరాలి. అందుకే నేను పోరాడుతున్నానని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టూ పూర్తిచేయలేని అసమర్థుడు జగన్. ఆయన మానసిక స్థితిని అధ్యయనం చేస్తే నార్సి విధానమని తేలింది. ఆ స్థితి ఉంటే వాళ్లు చెప్పిందే చేయాలి.. లేకపోతే దాడి చేసి చంపేస్తారు. మీ జీవితాలను మార్చే సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొస్తున్నా.. దీనికి మోదీ గ్యారంటీ కూడా కలుపుతున్నా' అని చంద్రబాబు అన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత ఇలాకా పులివెందుల లో ఎదురుగాలి వీస్తోందని, దీంతో ఆయన ప్రెస్టేషన్‌లోకి వెళ్లిపోయారని చంద్రబాబు నాయుడు అన్నారు. పాణ్యం నియోజకవర్గం చెన్నమ్మ సర్కిల్‌లో ఆయన ప్రజాగళం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రాజెక్టులకు మరమ్మతులు చేయక పోవడంతో కొట్టుకుపోయాయని, జే బ్రాండ్ స్మశానంకు పంపే బ్రాండ్ జే బ్రాండ్ డబ్బులు జగ్గూ బాయ్‌కి వెళున్నాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో జే బ్రాండ్ పని అయిపోయిందని చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. జే బ్రాండ్‌ను స్మశానానికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో మద్యం ద్వారా వచ్చే డబ్బులు జే బ్రాండ్ డాన్ జగ్గూ బాయ్‌కు వస్తున్నాయని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యం బాగోలేకున్నా సీఎం జగన్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. కల్తీ మద్యం తాగి చనిపోతున్నా సీఎం జగన్ లెక్క చేయడం లేదని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి చంద్రబాబు మాట్లాడారు.

దాని వల్ల మీ ఇళ్లు, పొలం ఏవీ మీ పేరు మీద ఉండవని ప్రజలకు సూచించారు. దానికి సంబంధించిన జీవో ప్రతులను చంద్రబాబు తగల బెట్టారు. సీఎం జగన్ సైకో అని విమర్శించారు. అబద్దాలు చెప్పి, చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు మరమ్మతులు చేయక పోవడంతో కొట్టుకుపోయాయని వివరించారు. పాన్యం ఎమ్మెల్యేగా గౌరు చరితా రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించండితో గెలిపించాలని ప్రజలను చంద్రబాబు కోరారు.

## అవినాశ్ లాగా గొడ్డలి
# రాజకీయాలు రావు

**వైఎస్ పేరును ఛార్జిషీటులో చేర్పించింది తనయుడే**

**జగన్ ప్రభుత్వ అవినీతిపై బిజెపికి ఎందుకింత ప్రేమ**

**రాష్ట్రంలో ట్రయాంగిల్ లవ్‌స్టోరీ నడుస్తోంది**

**మోడీ కోసం బాబు, జగన్ పోటీపడి నడుస్తున్నారు**

**మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ షర్మిల విమర్శలు**



**కడప,మే6:** అవినాష్ మాదిరిగా అర్ధరాత్రి గొడ్డలి రాజకీయాలు తమకు తెలియదని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. జగన్ ను చూసుకునే తెలంగాణ నేత రాఘవరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రూ.వెయ్యి కోట్లు తీసుకున్నట్లు రుజువులు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 'ఒకసారి ఆలోచన చేయండి. ఇదే జగన్ మోహన్ రెడ్డి వివేకా హత్య తర్వాత సిబిఐ విచారణ అడిగారు. సీఎం అయ్యాక విచారణ వద్దు అన్నారు. అప్పుడొక మాట... ఇప్పుడొక మాట. వైఎస్ పేరును ఛార్జ్ షీట్ లో పెట్టించారు. పొన్నవోలుకి అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చారు. సొంత తండ్రి పేరు ఛార్జ్ షీట్ లో చేర్పించిన ఘనత జగన్ ది. నా భర్త అనిల్ పై అవినాష్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ల్యాండ్ క్రూజర్ లో వెళ్లి కలిశాడట. నా భర్తకు ఏ ఇంటికి వెళ్లాల్సిన అవసరం లేదు.' అని షర్మిల వ్యాఖ్యానించారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో పెట్టించిన వారికి ఏఏజీ పదవి ఇచ్చారనివైఎస్ షర్మిల ఆరోపించారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేకా హత్య కేసుపై మాట్లాడుతూ జగన్ అధికారంలో లేనప్పుడు సీబీఐ విచారణ కావాలని అడిగారని గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే ఎందుకు వద్దన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌ను చూసుకునే తెలంగాణ నేత రాఘవరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రూ.వెయ్యి కోట్లు తీసుకున్నట్లు రుజువులు ఉంటే బయటపెట్టాలన్నారు. ఇటీవల కడప ఎంపీ అవినాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల పైనా షర్మిల స్పందించారు. తన భర్త అనిల్ కుమార్ భాజపా నేతను ఎక్కడా కలవలేదు.. కలవరని చెప్పారు. అవినాష్ మాదిరి అర్ధరాత్రి గొడ్డలి రాజకీయాలు తమకు తెలియదని ఎద్దేవా చేశారు. 'కంటికి కనిపించని పొత్తును జగన్ కొనసాగిస్తున్నారు. క్రైస్తవులపై దాడి ఘటనలో కూడా వైకాపా స్పందించలేదు. అదానీ, అంబానీలకు ప్రభుత్వ ఆస్తులను సీఎం దోచిపెట్టారు. జగన్ భాజపా దత్తపుత్రుడని నిర్మలా సీతారామన్ చెప్పారు. మోదీ వారసుడిగానే ఆయన ఉన్నారు..

# టీమిండియా కొత్త జెర్సీ..

## హెలిక్యాప్టర్ ఎంట్రీ అదిరిందిగా..!



ప్రతిష్ఠాత్మక ఐసీసీ టోర్నీ అంటే చాలు టీమిండియా కొత్త జెర్సీతో బరిలోకి దిగుతోంది. ఈసారి టీ20 వరల్డ్ కప్‌లోనూ భారత క్రికెటర్లు నయా జెర్సీలో తళుక్కుమననున్నారు. సోమవారం ఇండియా టీమ్ స్పాన్సర్ అడిడాస్ ఇండియా కంపెనీ కొత్త జెర్సీని ఆవిష్కరించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, జడేజా, కుల్దీప్ యాదవ్‌లు చూస్తుండగా హెలిక్యాప్టర్ ఎంట్రీతో జెర్సీని విడుదల చేసింది. ప్రపంచ కప్ కోసం రూపొందించిన జెర్సీ ప్రత్యేకంగా ఉంది. భుజాలపై కాషాయ రంగు, తెలుపు రంగు అడ్డ గీతలు.. మిగతా భాగమంతా నీలి రంగుతో చూడముచ్చటగా ఉంది. దాంతో, అభిమానులు 'జెర్సీ సూపర్' అంటూ కామెంట్లు పెడతున్నారు.

# పంజాబ్ టీమ్‌లోకి ధోనీని తీసుకొమ్మని ఓ ఫ్యాన్ రిక్వెస్ట్..

## ప్రీతీ జింతా ఏం చెప్పిందో తెలుసా..?





ఐపీఎల్‌లో టోర్నీల్లో 'పంజాబ్ కింగ్స్' జట్టులో ఎంఎస్ ధోనీని చూడాలని ఉందంటూ ఓ అభిమాని ప్రీతీ జింతాకు ట్వీట్ చేశాడు. పంజాబ్ కింగ్స్ టీమ్ సహ యజమాని అయిన ప్రీతీ జింతా ఆ అభిమాని అభ్యర్థనకు ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు.

ధోనీని ఎవరు కాదంటారని, ప్రతి ఒక్కరూ కోరుకుంటారని, నాతో సహా ప్రతి ఒక్కరూ ఆయనకు అభిమానులేనని వ్యాఖ్యానించారు. తన అధికారిక ఎక్స్ ఖాతాలో ప్రీతీ జింతా ఇచ్చిన ఈ రిప్లై నెటిజన్‌ల మనసు దోచుకుంది. తన రిప్లైలో ఆదివారం పంజాబ్, చెన్నై జట్ల మధ్య జరిగిన మ్యాచ్ గురించి కూడా జింతా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిన్నటి మ్యాచ్‌లో పంజాబ్ జట్టు గెలువాలని, ధోనీ సిక్సర్‌లు కొట్టాలని తాను కోరుకున్నానని.. కానీ దురదృష్టవశాత్తు మా టీమ్ గెలువలేదని, ధోనీ సిక్స్‌లు కొట్టకుండానే ఔటయ్యాడని ప్రీతి జింతా పేర్కొన్నారు. ఓమేశ్ అనే ఓ అభిమాని ఓమేశ్ క్రికెట్‌హాలిక్ అనే తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ప్రీతి జింతాకు సోమవారం మధ్యాహ్నం ఒక అభ్యర్థన చేశాడు. 'మేడమ్ మేం ఎంఎస్ ధోనీని పంజాబ్ కింగ్స్ జట్టులో చూడాలని అనుకుంటున్నాం' అంటూ ఓ ఎమోజీని.. ఎరుపు, పసుపు లవ్ సింబల్స్‌ను జతచేశారు. ప్లీజ్ చాట్ అని అభ్యర్థించాడు. దానికి ప్రీతీ జింతా పైవిధంగా స్పందించారు.

# యువ ఫుట్‌బాలర్‌పై యాసిడ్ దాడి.. అనుమానితుడి అరెస్ట్



మలేషియా జాతీయ జట్టు ఫుట్‌బాలర్ ఫైజల్ హలీం(%ఖీబఱఙబశ్రీ ష్కీఱశ్రీఱఎ%) తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. 26 ఏండ్ల అతడిపై యాసిడ్ దాడి(%ూషఱస ూ్‌్ఱషనన%) జరిగింది. ఈ సంఘటనలో ఫైజల్ అదృష్టవశాత్తూ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కౌలాలంపూర్‌లోని పెటలింగ్ జయ జిల్లాలో మే 5 ఆదివారం ఫైజల్‌పై ఒక వ్యక్తి యాసిడ్ చల్లాడు. ఈ ప్రమాదంలో ఫైజల్‌కు కాలిన గాయాలయ్యాయి. ఒంటిపై కాలిన గాయాలతో అతడు బెంచీ మీద కూర్చున్న ఫొటోలు నిమిషాల్లోనే ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. యాసిడ్ ప్రభావంతో ఫైజల్ మెడ, భుజాలు, చేతులు, ఛాతిపై చర్మం లేచివచ్చి ంది. ఈ విషయం తెలియగానే ఫైజల్‌ను హుటాహుటిన హాస్పిటల్‌కు తరలిం చారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఫైజల్‌పై యాసిడ్ దాడి కేసులో పోలీసులు ఒక అనుమానితుడిని అరెస్ట్ చేశారు. అయితే.. ఏ ఉద్దేశంతో అతడు ఫుట్‌బాలర్‌పై దాడి చేశాడు? అనేది మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది.

**'మికీ'గా పాపులర్**

ఫైజల్‌పై దాడిని అక్కడి స్పోర్ట్స్ అధికారులు తీవ్రంగా ఖండించారు. 'ఫైజల్‌పై యాసిడ్ దాడిని గట్టిగా ఖండిస్తున్నా. అతడికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులను కోరుతున్నా' అని నజ్వాన్ హల్మి అనే అధికారి ఓ ప్రకటనలో తెలిపాడు. 'మికీ'గా పేరొందిన 26 ఏండ్ల ఫైజల్ మలేషియా జట్టులో కీలక ఆటగాడు. మలేషియా సూపర్ లీగ్ క్లబ్ సెలంగొర్ తరఫున స్ట్రయికర్‌గా రాణిస్తున్నాడు.

# ఆన్‌లైన్ చెస్‌లో చీటింగ్..

## భారత గ్రాండ్‌మాస్టర్‌పై షాకింగ్ కామెంట్స్



ప్రపంచ చెస్‌లో భారత కుర్రాళ్లు ఆధిపత్యం చెలాయిస్తున్న సమయంలో ఓ షాకింగ్ న్యూస్. యువ గ్రాండ్ మాస్టర్ నిహాల్ సరిన్ పై మాజీ వరల్డ్ చాంపియన్ వ్లాదిమిర్ క్రామ్నిక్ (%ఎశ్రీఖఎఱఎఱతీ ఖతీఖఎఱఎఱన%) సంచలన ఆరోపణలు చేశాడు. ఆన్‌లైన్ చెస్‌లో 19 ఏండ్ల నిహాల్ చీటింగ్‌కు పాల్పడ్డాడని క్రామ్నిక్ అన్నాడు. ఈ ఏడాది ప్రపంచంలోని టాప్ 10 ఆటగాళ్లతో నిహాల్ ఆన్‌లైన్ బ్లిట్జ్‌లో తలపడ్డాడు. అయితే.. గణిత శాస్త్ర లెక్కల ప్రకారం ఒక ఆటగాడు 99.9999 శాతం పాయింట్లు సాధించడం దాదాపు అసాధ్యం అని క్రామ్నిక్ తెలిపాడు. నిహాల్ 14 ఏండ్ల వయసులో గ్రాండ్‌మాస్టర్‌గా ఎదిగాడు. బ్లిట్జ్ రేటింగ్ 2,704 పాయింట్లతో నిహాల్ విజేతగా అవతరించాడు. అయితే.. నిహాల్ మేనేజర్ ప్రియదర్శన బంజన్ మాత్రం అవేవీ నిజం కాదని తేల్చిపారేశాడు. 'క్రామ్నిక్‌కు దమ్ముంటే నిహాల్‌తో ముఖాముఖిగా తలపడాల'ని సవాల్ విసిరాడు. బంజన్ చాలెంజ్‌కు క్రామ్నిక్ ఇంకా స్పందించలేదు.

# పోస్టాఫీస్ స్కీములు భళా..

## రిస్క్ తక్కువ రాబడి ఎక్కువ



రిస్క్ తక్కువ-రాబడి ఎక్కువ ఇది.. పోస్టాఫీస్ పథకాల్లో ఉన్న సౌలభ్యం. మీ భవిష్యత్తు కోసం మీ సంపద వృద్ధి చెందేలా పోస్టాఫీస్ రకరకాల పెట్టుబడి మార్గాలను అందిస్తున్నది. పైగా వీటిలో చాలావరకు ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపుల్నీ ఇస్తున్నాయి. ప్రస్తుతం దాదాపు 9 రకాల సేవింగ్స్ స్కీములు పోస్టాఫీస్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. ప్రతీ 3 నెలలకోసారి ఈ స్కీముల వడ్డీరేట్లను కేంద్ర ప్రభుత్వం సవరిస్తుంది. ఆయా పథకాలను ఒక్కసారి పరిశీలిస్తే..

**సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం**

సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం (ఎస్‌సీఎస్ఎస్)లో వడ్డీరేటు అత్యధికంగా 8.60 శాతం. 60 ఏండ్లు దాటిన వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఉన్న ఈ పథకంలో కనీస డిపాజిట్ రూ.1,000. గరిష్ఠం రూ.15 లక్షలు. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులూ ఉంటాయి.

**సుకన్య సమృద్ధి యోజన**

ఆడపిల్లల కోసం ఉద్దేశించిన ఈ సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) స్కీంలో మదుపు చేస్తే 8.40 శాతం వడ్డీరేటును పొందవచ్చు. నెలకు రూ.250 చొప్పున కూడా డిపాజిట్ చేయవచ్చు. సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులనూ అందుకోవచ్చు.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్**

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)లో వడ్డీరేటు 7.90 శాతం. ఈ స్కీం కింద ఏటా రూ.500 నుంచి రూ.1.5 లక్షల వరకు ఎంతైనా మదుపు చేసుకోవచ్చు. సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలూ అందుతాయి.

**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీం**

ఐదేండ్ల కాల పరిమితి కలిగిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ) పథకంలో 8వ విడుత నడుస్తున్నది. ఇందులో వడ్డీరేటు 7.70 శాతం. కనీస పెట్టుబడి రూ.1,000. గరిష్ఠ పరిమితి అంటూ లేదు. ఎంతైనా పెట్టుబడులుగా పెట్టుకోవచ్చు.

**టర్మ్ డిపాజిట్ స్కీం**

ఇందులో వడ్డీరేటు 6.90 శాతం నుంచి 7.70 శాతం వరకు ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000. గరిష్ఠంగా ఎంతైనా మదుపు చేసుకోవచ్చు. సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులు వర్తిస్తాయి.

**పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కం స్కీం**

పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కం (పీఎంఐ) పథకంలో వడ్డీరేటు 7.60 శాతం. కనీస పెట్టుబడి రూ.1,500. సింగిల్ అకౌంట్లలో గరిష్ఠ పెట్టుబడికున్న పరిమితి రూ.4.5 లక్షలు. జాయింట్ అకౌంట్లలో రూ.9 లక్షలు.

**కిసాన్ వికాస్ పత్ర**

పోస్టాఫీస్ అందిస్తున్న అత్యంత పాత పథకాల్లో ఈ కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) ఒకటి. ఇందులో వడ్డీరేటు 7.60 శాతం. కనీస పెట్టుబడి రూ.1,000.

**రికరింగ్ డిపాజిట్ స్కీం**

ఈ స్కీంలో వడ్డీరేటు 7.20 శాతం. కనీస పెట్టుబడి రూ.100. గరిష్ఠంగా ఎంతైనా డిపాజిట్ చేసుకోవచ్చు.

**సేవింగ్స్ అకౌంట్**

బ్యాంకుల తరహాలో అందుబాటులో ఉన్న సేవింగ్స్ అకౌంట్ ఇది. పోస్టాఫీస్ పొదుపు ఖాతాదారులు.. తమ డిపాజిట్లపై 4 శాతం వడ్డీరేటును అందుకోవచ్చు. ఖాతాలో కనీసం రూ.500 ఉంచాల్సిందే. గరిష్ఠంగా ఎంతైనా వేసుకోవచ్చు.

# డిజిటల్ గోల్డ్ కొంటారా?..

## అయితే ఈ విషయాలు తెలుసుకోండి..!

**సంప్రదాయ బంగారానికి (నగలు, నాణేలు, కడ్డీలు) ఉన్న దొంగతనం బెడద డిజిటల్ గోల్డ్‌కు ఉండదు.**
**చిన్నచిన్న మదుపరులకూ అనువైనది.**
**నగదులోకి సులభంగానే మార్చుకోవచ్చు.**
**ఎప్పుడైనా ఆన్‌లైన్‌లో అమ్ముకోవడానికి, కొనడానికి వీలుంటుంది.**
**సురక్షితమైన పెట్టుబడి. ధరల్లో, నాణ్యతలో అత్యంత పారదర్శకత ఉంటుంది**




బంగారం కొనుగోళ్లకు అక్షయ తృతీయ ఎంతో ప్రత్యేకం. ఈ ఏడాదికిగాను ఈ నెల 10 (శుక్రవారం)న వస్తున్నది. ఈరోజున పసిడి కొనుగోళ్లు శుభప్రదమని భారతీయుల నమ్మకం. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న చిన్న, పెద్ద నగల వ్యాపారులు సైతం కొనుగోలుదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తారు. మార్కెట్‌లో ఆఫర్లు, గిఫ్ట్‌లు, తగ్గింపులు అంటూ సందడే సందడి. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా కొనుగోలుదారుల ఆలోచనా తీరులోనూ మార్పులు వచ్చాయి. ఈ క్రమంలోనే భౌతిక బంగారం నుంచి డిజిటల్ గోల్డ్ వైపు కస్టమర్లు అడుగులు వేస్తున్నారు. గత కొన్నేండ్లుగా అక్షయ తృతీయకు ఈ డిజిటల్ గోల్డ్‌ను కొనేవారు క్రమేణా పెరుగుతూ వస్తుండటం కూడా గమనార్హం. బంగారంతో పోల్చితే డిజిటల్ గోల్డ్‌కున్న అనుకూలతల్ని పరిశీలిస్తే..

**డిజిటల్ గోల్డ్ అంటే?**

డిజిటల్ గోల్డ్‌కు భౌతిక రూపం అంటూ ఏమీ ఉండదు. బ్లాక్‌చైన్ టెక్నాలజీ ఆధారంగా లావాదేవీలు నడుస్తాయి. అయితే సంప్రదాయ మార్కెట్‌లోని బంగారం ధరలు.. డిజిటల్ గోల్డ్ విలువను ప్రభావితం చేస్తాయి. గోల్డ్ ఈటీఎఫ్‌లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్, గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్స్, సావరిన్ గోల్డ్ బాండ్లు (ఎస్‌జీబీ) డిజిటల్ గోల్డ్‌గానే పరిగణించవచ్చు.

# 20 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న 'ఆర్య'..

## భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్న దిల్ రాజు..?




టాలీవుడ్ హీరో అల్లుఅర్జున్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. మెగా ట్యాగ్‌తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా..తన నటన, అభినయంతో ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపు ఏర్పుచుకుని ఐకాన్ స్టార్‌గా పేరు సంపాదించుకున్నాడు. అయితే అల్లు అర్జున్ కెరీర్‌లో ఎప్పటికి గుర్తుండిపోయే చిత్రం అంటే వెంటనే గుర్తొచ్చేది ఆర్య. అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్‌ల కాంబోలో వచ్చిన ఈ చిత్రం మే 7 2004లో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ట్రయాంగిల్ లవ్‌స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా అల్లు అర్జున్‌కు తిరుగులేని క్రేజ్ తెచ్చిపెట్టడమే కాకుండా దర్శకుడిగా సుకుమార్‌కు మంచి బ్రేక్‌ను ఇచ్చింది. అయితే ఈ సినిమా విడుదలై రేపటికి 20 ఏండ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ సందర్భంగా మూవీని గుర్తు చేసుకుంటూ చిత్రా నిర్మాత దిల్ రాజు, అతని బృందం హైదరాబాద్‌లో భారీ ఈవెంట్‌ను నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అఫీషియల్.. ధనుష్ రాయన్ థియేటర్లలో సందడి చేసేది అప్పుడే..!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాల్లో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న రాయన్ డీ50వగా తెరకెక్కుతున్న ఈ మూవీ అప్‌డేట్ ఇస్తూ రిలీజ్ చేసిన ఫ్రీ లుక్‌లో ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలవడమే కాదు.. రాయన్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.తాజాగా ఈ సినిమా విడుదల తేదీపై క్లారిటీ వచ్చింది. రాయన్‌ను జూన్ 13న (గురువారం) ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ వార్తతో ఫుల్ ఖుషీ అవుతున్నారు ధనుష్ అభిమానులు, మూవీ లవర్స్. ఈ మూవీలో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, విష్ణువిశాల్, కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు.యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో నార్త్ మద్రాస్ బ్యాక్ డ్రాప్‌లో సాగే గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ధనుష్ ఈ మూవీలో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ధనుష్ పవర్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి.ధనుష్ మరోవైపు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు.

# షూటింగ్ టైంలో మమ్ముట్టి సర్‌ప్రైజ్

## ఫ్యామిలీ రియాక్షన్ చూడండి



పాన్ ఇండియా స్టార్ హీరో, మాలీవుడ్ మెగాస్టార్ మమ్ముట్టి ఏడు పదుల వయస్సు దాటినా ఆ ఛాయలేమీ కనిపించకుండా.. నాతో పోటీపడాలంటే మాత్రం కష్టమేనంటూ కుర్రహీరోలకు చెప్పకనే చెబుతున్నాడు. ప్రస్తుతం ఓ సినిమా షూటింగ్‌తో బీజీగా ఉండగా.. షూటింగ్ టైంలో ఓ ఇంటిని సందర్శించాడు మమ్ముట్టి. తెలుపు రంగు లుంగీ, గ్రే కలర్ హాఫ్ షర్ట్‌లో ఉన్న మమ్ముట్టి ఎవరూ ఊహించని విధంగా సాధారణంగా ఆ కుటుంబసభ్యులను కలిశాడు. మొదట బామ్మతో తీరిగ్గా మాట్లాడిన మమ్ముట్టి.. అనంతరం మిగిలిన కుటుంబసభ్యులతో కలిసి ముచ్చటించాడు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నాడు. సూపర్ స్టార్‌డమ్ ఉన్న మమ్ముట్టి గొప్ప మనసుతో ఎవరూ ఊహించని సింపుల్‌గా సర్‌ప్రైజ్ ఇవ్వడంతో ఆ కుటుంబసభ్యులు ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు. సింప్లిసిటీకి ఐకాన్‌గా కనిపిస్తున్న మమ్ముట్టి విజువల్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఈ స్టార్ హీరో నటిస్తున్న సినిమాల్లో ఒకటి టర్బో ఈ మూవీ నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ లాంఛ్ చేశారని తెలిసిందే.. షార్ట్ హెయిర్, కోరమీసాలతో ఉన్న మమ్ముట్టి బ్లాక్ షర్ట్, తెలుపు లుంగీలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. టర్బో చిత్రాన్ని జూన్ 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వైశాక్ ఫిల్మ్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి మిధున్ మాన్యుయెల్ థామస్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి మమ్ముట్టి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తుండటం విశేషం. మమ్మీ బజూక సినిమాతోపాటు మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

# 'కుబేర' కోసం ధనుష్ సాహసం

## 10 గంటల పాటు డంపింగ్ యార్డులో



తమిళ నటుడు ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'కుబేర'. ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్, ఫిదా, లవ్‌స్టోరీ వంటి బ్లాక్ బస్టర్‌లు అందుకున్న శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. అక్కినేని నాగార్జున ప్రత్యేకపాత్ర పోషిస్తున్నారు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి బ్యాంకాక్ షెడ్యూల్‌లో లీకైన ధనుష్, నాగార్జున లుక్‌లకు సినిమాపై అంచానాలు పెంచాయి. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ షూటింగ్‌లో ధనుష్ చేసిన పనికి ప్రశంసలు కురిపిస్తున్నారు నెటిజన్లు. ఈ చిత్ర షూటింగ్ ముంబయిలోని అతి పెద్ద డంప్‌యార్డ్‌లో జరుగుతుండగా.. మూవీలోని సన్నివేశాలు సహజంగా రావడం కోసం ధనుష్ 10 గంటల సేపు మాస్క్ కూడా లేకుండా డంప్‌యార్డ్‌లో నటించారని చిత్రయూనిట్ ప్రకటించింది. దీంతో సినిమాపై అతడికున్న డెడికేషన్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు కలిసి నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: నికేత్ బొమ్మి, నిర్మాతలు: సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు.

# శరవేగంగా గేమ్ ఛేంజర్ షూటింగ్

## చిత్రంలో సన్నివేశం లీక్..నెట్టింట హల్‌చల్



రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా 'గేమ్ చేంజర్' సినిమా చిత్రీకరణ జరుగుతున్నశరవేగంగా సాగుతోంది. శంకర్ ఈ సినిమాకి దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. రామ్ చరణ్ ఈ సినిమాలో రెండు పాత్రల్లో కనపడనున్నారని తెలుస్తోంది. ఒక పాత్రకి కియారా అద్వానీ కథానాయిక కాగా, ఇంకో పాత్రకి అంజలి కథానాయిక. ఈ సినిమాలో ఇంకా చాలామంది నటీనటులు వున్నారు, అందులో శ్రీకాంత్, ఎస్.జె. సూర్య, సునీల్, సముద్రఖని, జయరాం లాంటి వారు నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మళ్ళీ వార్తల్లో వుంది. ఈసారి ఈ సినిమా చిత్రీకరణ జరుగుతుండగా ఈ సినిమా నుంచి లీకయిన సన్నివేశం ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అందులో పంచె కట్టులో వున్న రామ్ చరణ్, శ్రీకాంత్ ని హగ్ చేసుకుంటూ వున్న సన్నివేశం లీకయింది. మెగా అభిమానులు ఈ సన్నివేశం చూసి, ఇది థియేటర్ లో అయితే అదిరిపోతుంది అని సామాజిక మాధ్యమాల్లో ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. మామూలుగా పెద్ద సినిమాలు చిత్రీకరణ జరుగుతున్నప్పుడు మొబైల్ ఫోన్స్ సెట్ పైకి తీసుకెళ్లనివ్వరు, కానీ మరి ఈ సన్నివేశం ఎలా లీకయిందో కూడా అర్థం కావటం లేదు అని చిత్ర యూనిట్ సభ్యులు అంటున్నారు.అయితే ఇదేమీ మొదటిసారి కాదని, ఇంతకు ముందు కూడా ఈ చిత్రం నుండి, అలాగే వేరే చిత్రాల నుండి కూడా ఇలా చిత్రీకరణ సమయంలో సన్నివేశాలు సామాజిక మాధ్యమాల్లో పెట్టారని అంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఎక్కువగా అవుట్ డోర్ లో చెయ్యడం వలన మొబైల్స్ పై కంట్రోల్ ఉండదని చెపుతున్నారు. ఏమైనా ఈ సినిమాపై అంచనాలు చాలా భారీగా వున్నాయి. రామ్ చరణ్ 'ఆర్ఆర్ఆర్' తరువాత చేస్తున్న సినిమా ఇదే కావటం, ఈ సినిమా అన్ని భాషల్లో విడుదల చేస్తూ ఉండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

# దేవర ఎన్టీఆర్‌కు ప్రత్యేక మూవీ

## డైరెక్టర్ కొరటాల శివ కామెంట్స్




కొరటాల శివ దర్శకత్వంతో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామా 'దేవర'పై ఎన్టీఆర్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఆయన దీని గురించి మాట్లాడుతూ.. అభిమానులంతా కాలర్ ఎగరేసుకునేలాంటి సినిమా అని చెప్పడంతో ఆ అంచనాలు రెట్టింపయ్యాయి. తాజాగా దర్శకుడు చేసిన కామెంట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. ఓ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలో పాల్గొన్న కొరటాల శివ 'దేవర' గురించి మాట్లాడుతూ.. 'ఇటీవల తారక్ కూడా దీని గురించి మాట్లాడాడు. ఎన్టీఆర్‌కు, ఆయన అభిమానులకు ఈ సినిమా కచ్చితంగా ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రస్తుతానికి ఇంతకు మించి చెప్పలేను. త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయి' అన్నారు. దీంతో ఎన్టీఆర్ పుట్టినరోజు మే20 సందర్భంగా దీని నుంచి అప్‌డేట్ వచ్చే అవకాశముందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమవుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. కీలక పాత్రలో శ్రీకాంత్ కనిపించనున్నారు. తొలుత ఈ మూవీ మొదటి భాగాన్ని ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. అయితే కొన్ని కారణాల వల్ల దీని విడుదలను అక్టోబర్ 10కి వాయిదా వేశారు.

# సలార్-2 తెరకెక్కించే పనుల్లో ప్రభాస్

## బిజీగా పలు చిత్రాల షూటింగ్




ఏకకాలంలో రెండు మూడు సినిమాలతో ప్రయాణం చేయడంలో ప్రభాస్ రాటుదేలారు. కొన్నేళ్లుగా ఆయన ప్రయాణం అదే తరహాలోనే సాగుతోంది. చేస్తున్న సినిమా పూర్తవ్వక ముందే, మరో సినిమాని పట్టాలెక్కిస్తూ సమాంతరంగా ప్రాజెక్టుల్ని నడిపిస్తున్నారు. ప్రస్తుతం 'రాజాసాబ్' సినిమాలో నటిస్తున్న ఆయన... ఒప్పుకున్న మరో రెండు కొత్త చిత్రాల్నీ ఏకకాలంలో సెట్స్‌పైకి తీసుకెళుతున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ సినిమాని జులైలోనే ప్రారంభించనున్నారు. దీంతోపాటు, 'సలార్ 2' చిత్రీకరణకీ ప్రభాస్ పచ్చజెండా ఊపారు. వచ్చే నెల నుంచి ప్రభాస్ లేకుండానే 'సలార్2' చిత్రీకరణని మొదలు పెట్టనున్నారు. ఆయన జులై నుంచి ఈ సినిమా చిత్రీకరణలో పాల్గొనున్నట్టు తెలిసింది. అంటే ఒకే నెలలో రెండు సినిమాలు షురూ అవుతాయన్నమాట. మరోవైపు 'రాజాసాబ్' చిత్రీకరణనీ పూర్తి చేయనున్నారు. ఈ ఏడాదిలోనే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానీ మొదలు పెడతారు. ఈ వరుస చూస్తుంటే.. అభిమానులు ఏళ్ల తరబడి ఎదురుచూసే అవసరం లేకుండా వెంట వెంటనే తన సినిమాలతో సందడి చేయనున్నారన్నమాట.

# అల్లు అర్జున్ తరహాలో విజయ్‌కు స్వాగతం



ఆ మధ్య అల్లు అర్జున్ విశాఖ వెళ్లినప్పుడు అభిమానులు విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి తమ అభిమానం చాటుకున్నారు. ఇప్పుడు విజయ్ దేవరకొండ కూడా అదే తరహాలో విశాఖపట్నం వెళ్లారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో చేయబోతే సినిమా కోసమని విశాఖపట్నం వచ్చిన విజయ్ దేవరకొండకి విమానాశ్రయంలో పెద్దపెట్టున అభిమానులు విచ్చేసారు. అక్కడ నుండి అభిమానులు విజయ్ వాహనం వెనకాలే మోటారు సైకిల్ ర్యాలీ లా వెళ్లారు.ఇక విజయ్ కూడా తన అభిమానులను పలకరించడానికి తన కారు టాప్ ఓపెన్ చేసి నిలుచొని అందరికీ అభివాదం చేసుకుంటూ తను బసచేయనున్న హోటల్ కి వెళ్లారు. ఇప్పుడు ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఇంతకు ముందు అల్లు అర్జున్ వచ్చినప్పుడు ఎలా మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారో, అదే తరహాలో ఇప్పుడు విజయ్ దేవరకొండ కి కూడా అభిమానులు ర్యాలీ నిర్వహించడం ఆసక్తికరం.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com